

16లో

## శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 24, ఫిబ్రవరి 2026 16 పేజీలు





## కొత్త సారధులకు

# సమస్యల సవాళ్లు

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో ఇటీవల ఏర్పడిన మున్సిపల్ నూతన పాలకవర్గాలకు అభినందనలు వెల్లువెత్తుతున్నప్పటికీ, వారి ముందున్న సమస్యల కొండంత ఎత్తుగా కనిపిస్తోంది. పట్టణాల అభివృద్ధి, విలీన గ్రామాల మౌలిక సదుపాయాల కల్పన, అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టుల పూర్తి,ఇలా అనేక అంశాలు కొత్త సారధుల ముందు సవాళ్లుగా నిలిచాయి.

- అర్ధాంతరంగా ఆగిన సమీకృత మార్కెట్ యార్డులు
- నిధుల లేమితో నిలిచిన స్మశాన వాటికలు..
- చివరి మజిలీకి కష్టాలు
- కొత్త పాలకవర్గాలపై ప్రజల ఆశలు

2లో

అభివృద్ధికి నోచుకోని కాలనీలు

విలీన గ్రామాల దయనీయ స్థితి



## గోవర్ధన గిరిధారి అలంకారం, సింహవాహన సేవలో విహరించిన శ్రీవారు

### యాదాద్రి బ్రహ్మోత్సవాల్లో భక్తి పారవశ్యం

2లో

**యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త )** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారం స్వామి అమ్మవార్లను ఉదయం గోవర్ధన గిరిధారి అలంకారం, సాయంత్రం సింహవాహన సేవలు భక్తులను ఆధ్యాత్మి కానందంలో ముంచెత్తాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. గోవర్ధన గిరిధారి అలంకారం భక్తులకు దివ్యానుభూతి సుప్రభాత సేవ అనంతరం వేదపండితుల మంత్రోచ్చా రణల మధ్య స్వామి అమ్మ వార్లకు విశేష అభిషేకాలు నిర్వహించారు.

## పత్తి రైతులకు

# ఉపశమనం

ఈనెల **27** వరకు పత్తి కొనుగోళ్లు.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో **42** కొనుగోలు కేంద్రాలు

గడువు దగ్గర పడుతుండడంతో పత్తి ఏరే పనుల్లో రైతన్న



2లో

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** ఈ సంవత్సరం పత్తి సాగు చేసిన రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. అధిక వర్షాలతో పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిభందకం ఏర్పడడంతో పత్తి రైతులు నష్టపోతూ వస్తున్నారు. పెట్టుబడి పెద్ద మొత్తంలో పెడుతూ ఆశించిన దిగుబడి రాకపోవడంతో దిగాలు చెందుతున్నారు. తీరా పంట చేతికి వచ్చే సమయంలో అవాంతరాలు ఏర్పడుతుండడంతో దిగుబడి తగ్గి పెట్టుబడి పూడక పత్తి రైతులు దిగాలు చెందుతున్నారు. పత్తి కొనుగోలు విషయం లో యాప్ విధానాన్ని అమలు చేయడము రైతులను ఇబ్బందులకు గురి చేసింది.

# కొత్త సారథులకు సమస్యల సవాళ్లు

**అభివృద్ధికి నోచుకోని కాలనీలు..**
**విలీన గ్రామాల దయనీయ స్థితి**
**అర్ధాంతరంగా ఆగిన సమీకృత మార్కెట్ యార్డులు**
**నిధుల లేమితో నిలిచిన స్మశాన వాటికలు..**
**చివరి మజిలీకి కష్టాలు**
**కొత్త పాలకవర్గాలపై ప్రజల ఆశలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇటీవల ఏర్పడిన మున్సిపల్ నూతన పాలకవర్గాలకు అభినందనలు వెల్లువెత్తుతున్నప్పటికీ, వారి ముందున్న సమస్యల కొండంత ఎత్తుగా కనిపిస్తోంది. పట్టణాల అభివృద్ధి, విలీన గ్రామాల మౌలిక సదుపాయాల కల్పన, అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టుల పూర్తి,ఇలా అనేక అంశాలు కొత్త సారథుల ముందు సవాళ్లుగా నిలిచాయి.

**అభివృద్ధికి నోచుకోని కాలనీలు...**

పట్టణ పరిధిలోని పలు కాలనీలు ఇప్పటికీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్నాయి. వర్షాకాలంలో మురుగు నీరు నిలిచిపోవడం, వేసవిలో నీటి కొరత, వీధి దీపాల లేమి వంటి సమస్యలు నివాసితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పన్నులు వసూలు అవుతున్నప్పటికీ, తగిన సేవలు అందడం లేదని స్థానికులు వాపోతున్నారు.

**విలీన గ్రామాల పరిస్థితి దయనీయం...**

మున్సిపాలిటీలలో విలీనం చేసిన గ్రామాలు అభివృద్ధి పరంగా వెనుకబడి ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. విలీనానికి ముందు ఉన్న గ్రామ పంచాయతీ సదుపాయాలు కూడా క్రమంగా తగ్గిపోయాయని గ్రామస్తులు చెబుతున్నారు. మున్సిపల్ పథకాలు పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం వల్ల అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమైందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా గత ఏడేళ్ల క్రితం నూతన మున్సిపాలిటీల ఏర్పాటు సందర్భంగా విలీనమైన గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పూర్తిగా నిలిపివేయడంతో అనేక ప్రయోజనాలు దూరమయ్యాయి. చివరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నిధులు సైతం నిలువ నీడలేని నిరుపేద లబ్ధిదారులకు దరి చేరని పరిస్థితి నెలకొన్నది.

**అర్ధాంతరంగా ఆగిన సమీకృత మార్కెట్ యార్డులు...**

వ్యవసాయదారులకు, వ్యాపారులకు ఉపయోగపడేలా ప్రతిపాదించిన సమీకృత మార్కెట్ యార్డుల పనులు నిధుల కొరతతో మధ్యలోనే నిలిచిపోయాయి. కోట్ల రూపాయల అంచనాతో ప్రారంభించిన నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో భవనాలు అర్ధాంతరంగా మిగిలిపోయాయి. ఫలితంగా రైతులు పాత మార్కెట్ ప్రాంగణాలకే పరిమితమవుతున్నారు. ఆలేరు ,మోత్కూరు ,చౌటుప్పల్ ,పోచంపల్లి మున్సిపాలిటీల పరిధిలో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ యార్డ్ ల నిర్మాణాలు సైతం ఏళ్ల గడిచిపోతున్న మొండి గోడలకే పరిమితమయ్యాయి. పోచంపల్లి మున్సిపాలిటీల పరిధిలో అప్పటి మున్సిపాలిటీ శాఖ మంత్రి సమీకృత మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేసి ఏర్పాటుచేసిన శిలాఫలక శంకుస్థాపనకే పరిమితమైంది తప్ప అభివృద్ధి పనులు మాత్రం అడుగు ముందుకు కదలడం లేదని సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**స్మశాన వాటికలలో సదుపాయాల లేమి...**

పట్టణ పరిధిలోని స్మశాన వాటికలు కూడా అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నాయి. ప్రహరీ గోడలు, విద్యుత్ దీపాలు, తాగునీటి సౌకర్యం, వర్షాల నుంచి రక్షణ కల్పించే షెడ్లు లేకపోవడంతో ప్రజలు చివరి యాత్రలో ఇబ్బందులు పడుతున్నారు. నిధుల లేమి కారణంగా ప్రతిపాదిత పనులు



ముందుకు సాగడం లేదని అధికారులు చెబుతున్నారు. ఆలేరు, మోత్కూరు, పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిధుల లేమితో స్మశాన వాటికల నిర్మాణాలు అసంపూర్తిగానే ఆగిపోయాయి. లక్షల రూపాయలతో నిర్మించాల్సిన స్మశాన వాటికల నిర్మాణాలు నిధుల లేమితో అసంపూర్తిగానే ఆగిపోయాయి. వచ్చిన నిధులు సైతం ప్రణాళిక బద్ధంగా ప్రజల అభీష్ట మేరకు వినియోగిస్తే నూతన పాలకవర్గ సభ్యులు ప్రజల ఆదరాభిమానాలు చూరగొననున్నారు.

**ప్రజల ఆశలన్నీ కొత్త పాలకవర్గాలపైనే...**

ప్రజల ఆశలు నూతన చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లపై కేంద్రీకృతమ య్యాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణ ప్రణాళిక, పారదర్శక పాలన, నిధుల సమర్థ వినియోగం,ఇవే కొత్త పాలకవర్గాల విజయానికి కీలకాంశాలుగా మారనున్నాయి. జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీల అభివృద్ధి దిశగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగితేనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోగలరని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. కొత్త సారథులు సమస్యలను అవకాశాలుగా మలుచుకుంటారా? లేక పాత విధానాలనే కొనసాగిస్తారా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

**మోత్కూర్ ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా : మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న**



మోత్కూరు మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే అందుకు అహర్నిశలు కృషి చేస్తానని మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య అన్నారు. జిల్లాలోనే మోత్కూరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి జిల్లా మంత్రుల సహకారంతోపాటు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆశీస్సులతో నిరంతర ప్రజలకు అందుబాటులో ఉండి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

**అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తా.. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు**



పోచంపల్లి మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అన్నారు. రాజధానికి సమీపంలో ఉన్న పోచంపల్లి మున్సిపాలిటీని జిల్లా మంత్రుల సహకారంతోపాటు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యుల సమిష్టి సహకారంతో మరింతఅభివృద్ధి చేస్తానని అన్నారు .

# పత్తి రైతులకు ఉపశమనం

**ఈనెల 27 వరకు పత్తి కొనుగోళ్లు**
**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 42 కొనుగోలు కేంద్రాలు**
**గడువు దగ్గర పడుతుండడంతో పత్తి ఏరే పనుల్లో రైతన్న**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** ఈ సంవత్సరం పత్తి సాగు చేసిన రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. అధిక వర్షాలతో పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిభందకం ఏర్పడడంతో పత్తి రైతులు నష్టపోతూ వస్తున్నారు. పెట్టుబడి పెద్ద మొత్తంలో పెడుతూ ఆశించిన దిగుబడి రాకపోవడంతో దిగాలు చెందుతున్నారు. తీరా పంట చేతికి వచ్చే సమయంలో అవాంతరాలు ఏర్పడుతుండడంతో దిగుబడి తగ్గి పెట్టుబడి పూడక పత్తి రైతులు దిగాలు చెందుతున్నారు. పత్తి కొనుగోలు విషయం లో యాప్ విధానాన్ని అమలు చేయడము రైతులను ఇబ్బందులకు గురి చేసింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు యాప్ పై అవగాహన లేక అవస్థలు పడ్డారు. పత్తి పంట కొనుగోళ్ల విషయంలో రైతుల విజ్ఞప్తి మేరకు గడువు పెంచుతూ వస్తున్నారు. ఈనెల 20 వరకు మాత్రమే పత్తి కొనుగోలు చేస్తామని సిసిఐ ప్రకటించింది. కానీ రైతులు గడువు పెంచాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విన్నవించగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడి పత్తి కొనుగోలు ఈనెల 27 వరకు చేసేలా అనుమతి తీసుకున్నారు. దీంతో పత్తి రైతులు గడువు సమీపిస్తున్నందున పత్తి ఏరే పనుల్లో నిమగ్నం అయ్యారు. కూలీలు దొరకకపోతే ఇతర ప్రాంతాల నుంచి రప్పించి పత్తి ఏరించి కొనుగోలు కేంద్రాలకు రప్పిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 42 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో 6 కేంద్రాలు, నల్లగొండ జిల్లాలో 23 కేంద్రాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 13 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు వేగవంతం చేశారు. ఇళ్లలో ఉంచిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. పత్తి చేలో కూలీలతో ఏరివేసే ప్రక్రియ వేగవంతం చేసి కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మరో నలభై శాతం పత్తి కొనుగోలు కేంద్రాలకు రావాల్సి ఉందని అధికారులు అంటున్నారు. మరో నాలుగు రోజులు గడువు ఉండడంతో రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తరలించే పనులు వేగవంతం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 7,65,130 ఎకరాలలో పత్తి సాగు చేశారు. ఇప్పటివరకు సీసీఐ అధికారులు 23,87,058 క్వింటాళ్లు ఖరీదు చేశారు. సూర్యాపేట జిల్లాలో 83,927 ఎకరాలలో పత్తి సాగు చేశారు. నల్లగొండ జిల్లాలో 5,68,010 ఎకరాలలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,13,193 ఎకరాలలో పత్తి సాగు చేశారు. గడువు సమీపిస్తుండడంతో సిసిఐ పత్తి కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేసింది. కాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు తీసుకురావడంతోపాటు రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం కొనసాగుతుంది. రైతుల వివరాలను రిజిస్ట్రీ చేయించుకోవాలి. అదేవిధంగా పంటల నమోదు నిమిత్తము యాప్ లో వివిధ పంటలు సాగు వివరాలను నమోదు చేస్తున్నారు. రైతులు ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారు యాప్ లో నమోదు చేయడం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు పొందే అవకాశం ఉంటుంది.



# గోవర్ధన గిరిధారి అలంకారం, సింహవాహన సేవలో విహరించిన శ్రీవారు

**యాదాద్రి బ్రహ్మోత్సవాల్లో భక్తి పారవశ్యం**

**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త )** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి అమ్మవార్లను ఉదయం గోవర్ధన గిరిధారి అలంకారం, సాయంత్రం సింహవాహన సేవలు భక్తులను ఆధ్యాత్మి కానందంలో ముంచెత్తాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. గోవర్ధన గిరిధారి అలంకారం భక్తులకు దివ్యానుభూతి సుప్రభాత సేవ అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛా రణల మధ్య స్వామి అమ్మ వార్లకు విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గోవర్ధనగిరిని ఎత్తి గోపాల కులను రక్షించిన శ్రీకృష్ణ పరమాత్మ తత్వాన్ని ప్రతిబింబించే గోవర్ధన గిరిధారి రూపంలో స్వామివారిని అలంకరించారు. పుష్పాలంక రణలు, రత్నాభ రణాలు, సంప్రదాయ వస్త్రాలు ఈ అలంకారానికి మరింత శోభను చేకూర్చా యి. ఈ అలంకారం ద్వారా ధర్మరక్షణ, భక్తపరిపాలన, ప్రకృతి పరిరక్షణ వంటి సందేశాలు ప్రతిఫలిస్తున్నా యని అర్చకులు తెలిపారు. గోవర్ధన గిరిని ఎత్తి వర్షాల నుండి ప్రజలను కాపాడిన దైవత్వం, భక్తుల కష్టాలను తొలగించే



సంకేతంగా భావిం చబడుతోంది. స్వామి వారి దివ్యరూపాన్ని దర్శించేందుకు భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఆరాధన చేశారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు ప్రత్యేక భక్తి భావంతో స్వామి అమ్మ వాళ్లకు తమ ముక్కులను సమర్పించారు.సింహవాహన సేవ ధర్మ విజయం ప్రతీక సాయంత్రం బ్రహ్మోత్సవాల ప్రధాన ఆకర్షణగా సింహవాహన సేవ ఘనంగా జరిగింది. సింహంపై విరాజిల్లిన స్వామి అమ్మవార్ల దివ్యరూపం భక్తులను ముగ్ధులను చేసింది. సింహవాహనం ధైర్యం, శౌర్యంనకు ప్రతీక.అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి సంకేతంగా నిలుస్తుంది. విద్యుత్ దీపాలం కరణల మధ్య మంగళవా యిద్యాల నాదంతో స్వామివారి ఊరేగింపు ఆలయ ప్రదక్షిణ మార్గంలో సాగింది. జై లక్ష్మీనరసింహ నినాదాలతో యాదాద్రి గిరి మారుమోగింది. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు స్వామివారి వాహన సేవను తిలకిస్తూ మొక్కులు తీర్చుకు న్నారు. కొందరు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, మరికొందరు అన్నదాన సేవలోపాల్గొన్నారు. ఆధ్యా త్మిక, సాంస్కృతిక వాతావరణం వాహన సేవల సందర్భంగా భక్తి గీతాలు, హరికథా కార్యక్రమాలు నిర్వహించి బ్రహ్మోత్సవాలకు మరింత శోభను చేకూర్చారు. విద్యుత్ దీపాలతో వెలు గొందిన ఆలయ గోపురాలు రాత్రి వేళల్లో దివ్యక్షేత్రం గా కని పించాయి.మొత్తంగా గోవర్ధన గిరిధారి అలం కారం, సింహవాహన సేవలు యాదాద్రి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తి, సంప్రదాయం, వైభవాల సమ్మేళనంగా కొనసాగుతున్న ఈ ఉత్సవాలు భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తున్నాయి.



# నకిలీ బంగారం ఇచ్చి రూ।౦ లక్షల టోకరా వేసిన కేటుగాళ్ళు

### అప్పు తీర్చటానికి నకిలీ బంగారం అంటగట్టిన మాయగాడు

### ముందుగానే కుటుంబంతో సహా పరారీ



**హుజూర్ నగర్ క్రైమ్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** అవసరాల కోసం అప్పుగా తీసుకుని అది తీర్చటానికి బదులుగా నకిలీ బంగారం ఇచ్చి మోసం చేసిన ఘటన హుజూర్ నగర్ పట్టణంలో సోమవారం వెలుగు లోకి వచ్చింది . ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు ప్రాంతానికి చెందిన కత్తుల వెంకట శివనాంచారయ్య అలియాస్ ముత్తూట్ శివ చాలా సంవత్సరాలుగా హుజూర్ నగర్ ముత్తుట్ ఫైనాన్స్ లో వివిద హోదాలలో పనిచేశాడు. ఈ క్రమంలో పట్టణంలోని పలువురు తో నమ్మకంగా ఉంటూ తక్కువ ధరకే బంగారం ఆభరణాలు చేయిస్తానని డబ్బులు తీసుకుని చేయించేవాడు . పట్టణానికి చెందిన బెల్లంకొండ రమేష్ తో కూడా అలాగే లావాదేవీలు చేశాడు . ఆ పరిచయంతో పలుమార్లు డబ్బులు అప్పుగా తీసుకున్నాడు. బాకీ మొత్తం 5 లక్షలు కావడంతో తన డబ్బులు తనకు ఇవ్వాలని రమేష్ గట్టిగా అడగటంతో శివ తన దగ్గర నగదు లేదని తనకు సంబందించిన గోల్డ్ బిస్కట్ ఒకటి పట్టణంలోని ఓ జ్యూయలరీ షాపులో ఉన్నదని మరో 5 లక్షలు అక్కడ చెల్లించి ఆ బంగారం బిస్కెట్ తీసుకొమ్మని చెప్పాడు . దీంతో అతన్ని నమ్మి రమేష్ మరో 5 లక్షలు చెల్లించి ఆ బంగారం బిస్కెట్ ను తీసుకున్నాడు. కొద్ది రోజుల క్రితం రమేష్ కు ఇచ్చినట్లు గానే పట్టణంలో మరోకరికి ఇచ్చిన బంగారం నకిలీదని తేలటంతో శివను నిలదీసి వారికి రావలిసిన భాకీ ని వసూలు చేసుకున్నారు . దీంతో తన బాదితులు మరింత మంది వచ్చి దాడి చేస్తారని భావించిన శివ తన కుటుంభంతో సహా పరారయ్యాడు . ఈ విషయం తెలిసిన రమేష్ తన దగ్గర ఉన్న బిస్కెట్ ను మరో బంగారం షాపులో పరీక్ష చేయించాడు . ఈ పరీక్షలో అది నకిలీదని తేలింది . దీంతో తాను మోసపోయానని గ్రహించి గోల్డ్ బిస్కెట్ ఇచ్చిన జ్యూయలరీ షాపు దగ్గర కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేశాడు. షాపు యజమాని, శివ ఇద్దరూ కుమ్మక్కై తనకు నకిలీ బిస్కెట్లు అంటగట్టారని బాధితుడు ఆరోపించారు. నమ్మించి నకిలీ బంగారాన్ని అంటగట్టారని తమను మోసం చేసే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అని రమేష్ కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు .

## పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త. ఫిబ్రవరి. 23** నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం రోజు నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నేరుగా బాధితుల వినతులను స్వీకరించారు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది పిర్యాదుదారులు తమ వ్యక్తిగత, భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు మరియు ఇతర ఫిర్యాదులను సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణ విచారణ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సమయాను కూలంగా పరిష్కరించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా ఉన్నతాధి కారులను కలుసుకొని తమ సమస్యలను వెల్లడించుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా ఫాలోఅప్ చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధితులు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# ఈత చెట్ల నరికివేత...

## గీత కార్మికులకు అన్యాయం!

### తక్షణమే చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం

### గీత కార్మికుల సంఘాలు డిమాండ్.

### తాటికొల్ గ్రామంలో వెంచర్ డెవలప్మెంట్ పేరుతో

### ఈత చెట్ల నరికివేత





**.దేవరకొండ, పిబ్రవరి 23, ప్రభాత వార్త :** దేవరకొండ మండలం తాటికొల్ గ్రామంలో వెంచర్ డెవలప్మెంట్ పేరుతో ఈత చెట్లు నరికివేశారని బీసీ సంఘం మరియు గౌడసంగం నాయకులు దేవరకొండ ఎక్సయిజ్ అధికారికి పిర్యాదు చేయడం జరిగింది. గౌడ సంఘాల జె.ఏ.సి. జిల్లా చైర్మన్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో సుమారుగా వెయ్యికి పైగా గౌడ కుటుంబాలు ఉన్నాయని ఈ విదంగా వెంచర్ల పేరుతో ఈత చెట్లను నరికివేసుకుంటూ పోతే గౌడ కులస్థుల జీవనోపాధి అయినటువంటి కల్లు ఎక్కడ తీయాలని మండిపడ్డారు,కనీసం సంబంధిత అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జీవనోపాధి కలిగించే చెట్లను నరికీ గీత కార్మికులకు అన్యాయం చెయ్యొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికుల సంఘానికి అదేవిధంగా సంబంధిత అధికారులకు ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా ఈత చెట్లను నరకడం చట్ట పరంగా నేరమని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా బి.ఆర్.స్.నాయకులు బొడ్డు గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, గౌడ సంఘాల జె.ఏ.సి. జిల్లా చైర్మన్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,బొడ్డు గోపాల్ గౌడ్, పబ్బు సైదులు గౌడ్,జూలూరి శ్రీనివాస్ గౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.





# నేరాలు-దారుణాలు



## కళ్లముందే కన్నకొడుకు బావిలో పడి మృతి

### తన కళ్ళముందే కుమారుడు మృతి చెందడంతో తండ్రి విలవిలపోయాడు.



**దేవరకొండ, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త :** దేవరకొండ మండలంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వెనుక బావిలో పడి బాలుడు మృతి కలకలం, తండ్రి వెంట వాకింగ్ కు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి బాలుడు మృతి చెందిన ఘటన దేవరకొండ పట్టణంలో కలకలం రేపింది. యాచారం గ్రామం అనుముల మండలానికి చెందిన ఇరిగి శంకర్ కుమారుడు అన్మోల్ ఐదవ తరగతి దేవరకొండ పట్టణంలో కృష్ణవేణి పాఠశాలలో చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం తన తండ్రితో కలిసి వాకింగ్ కు వెళ్ళాడు. ఆ క్రామంలో ముదిగొండ రోడ్డులో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వెనుక ఉన్న బావిలో కాలు జారిపడి మృతి చెందాడు. మృతుని తల్లి నాగమణి కొండమల్లేపల్లి గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది, దీంతో అల్లారు ముద్దుగా పెరిగిన కుమారుడు తన కళ్ళముందే మృతి చెందడంతో ఆ తల్లితండ్రులు విలవిలలాడిపోయాడు.

## అనుమానాస్పద వ్యక్తులు గ్రామంలో సంచరిస్తే సమాచారం ఇవ్వండి

### గుడిపల్లి ఎస్సై డి నరసింహులు



**పెద్ద అడిశర్లపల్లి, 23 పిబ్రవరి ప్రభాతవార్త:** అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ఎప్పటికప్పుడు ఉమ్మడి పీఏపల్లి మండలంలోని ప్రజలు దృష్టి సారించాలని గుడిపల్లి ఎస్సై డి.నరసింహులు అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రానికి చెందిన గ్రామస్తులు,సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గుడిపల్లి ఎస్సైని కలిసి గ్రామంలో గత కొద్దిరోజులుగా దొంగల బెడద తో గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారని వారికి దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి ఈరోజు నుంచి గ్రామంలో ప్రత్యేక నిఘా ఏర్పాట్లను చేస్తానని ఆయన తెలిపారు,ఈ సందర్భంగా గుడిపల్లి ఎస్సై డి.నరసింహులు మాట్లాడుతూ గ్రామాలకి కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే సమాచారం సేకరించి పోలీసులకు తెలపాలన్నారు, ఉమ్మడి పీఏ పల్లి మండలంలో రాత్రి సమయాల్లో అనుమానాస్పద వ్యక్తులు గాని కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని,మండలంలో ఎక్కడైనా అనుమానాస్పదంగా గుర్తు తెలియని వాహనాలు కనిపించినా,చాలా రోజుల నుండి ఒకే ప్రదేశంలో నిలబెట్టి ఉన్నా, ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా సమాచారంఇవ్వాలన్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు.

## అక్రమ ఇసుక రవాణా అడ్డగింపు

### – రెండు లారీలు స్వాధీనం



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలను స్థానిక పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం 06:00 గంటల సమయంలో నార్కట్పల్లి ఎస్సైకు అందిన నమ్మదగిన సమాచారం మేరకు నార్కట్పల్లి గ్రామ శివారులోని కామినేని ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా అక్రమంగా, దొంగతనంగా ఇసుకను హైదరాబాద్ వైపు తరలిస్తున్న రెండు లారీలు పట్టుబడ్డాయి. టీజీ 07టీ 4554 టీఎస్ 07యూహెచ్ 4554 నెంబర్లు గల లారీలలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న విషయాన్ని గమనించి నపోలీసులు వెంటనే లారీలను మరియు వాటి డ్రైవర్లను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ ఘటనపై ఎస్సై పి. విష్ణుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## సామాజిక అంశాలపై అవగాహన



**నడిగూడెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

:విద్యార్థిని దశ నుండే సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు జిల్లాలో వారం రోజులపాటు నిర్వహించనున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం అరైవ్ ఆలైవ్ లో భాగంగా నడిగూడెం పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను ప్రమాద మరణాలను నివారించడానికి ముందస్తు జాగ్రత్తలు, అవగాహన అవసరమని తెలిపారు. విద్యార్థులు రోడ్డు భద్రత పట్ల ప్రమాదాల నివారణ పట్ల చుట్టుపక్కల వారిని తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలని కోరారు. ప్రయాణ సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు.

## రాజేష్ కుటుంబానికి ప్రభుత్వం అండ.



**కోదాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

ఇటీవల మృతి చెందిన పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో చేయూత అందిస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ హామీ ఇచ్చారు. రాజేష్ తల్లి లలితమ్మను కలెక్టర్ సోమవారం పట్టణంలోని ఆమె నివాసంలో కలిసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించిన నియామక పత్రం కూడా సిద్ధమైందని, మరో రెండు మూడు రోజుల్లో లలితమ్మకు నియామక పత్రాన్ని కూడా అందజేయ నున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల ప్రయోజనాలను ఆ కుటుంబానికి వర్తింపజేసి, అన్ని విధాలా అండగా ఉంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, తహసిల్దార్ వాజీద్ అలీ, యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఉమా అంజన్ గౌడ్ కు జర్నలిస్టుల అభినందనలు.

**కోదాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించిన కారింగుల అంజన్ గౌడ్ సతీమణి ఉమా అంజన్ గౌడ్‌ను కోదాడ జర్నలిస్టులు సోమవారం పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, అంజన్ గౌడ్ జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాడిన వ్యక్తి అని కొనియాడారు . అదే స్ఫూర్తితో ఉమా అంజన్ గౌడ్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని పారదర్శక పాలన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు నారప రాజు హరికిషన్, బంకా వెంకటరత్నం, వంగవీటి శ్రీనివాసరావు, కోట రాంబాబు, బాదే రాము, కొలిచలం నరేష్, పగడాలవాసు, బండి శ్రీను, జూలూరి బసవయ్య, సైదులు, శివ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అభ్యసన ప్రగతిని పరీక్షించాలి



**నడిగూడెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

మండలం లోని తెల్లబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలు సోమవారం నిర్వహించారు. ఈ సమావేశాలకు కాంప్లెక్స్ చైర్మన్ జి. పద్మావతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి బి.ఉపేందర్ రావ్ పాల్గొని మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎస్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలవారీగా రెమిడీయల్ బోధనపై చర్చించాలని ,ఎఫ్ ఎల్ ఎస్ మాకు టెస్ట్ 1 , 2 ఫలితాల ఆధారంగా విద్యార్థుల అభ్యసన ప్రగతి పైన విద్యార్థులను పరీక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్పీలుగా సిహెచ్ వెంకటేశ్వర్లు, సురేష్, నరసయ్య వ్యవహరించగా ప్రధానోపాధ్యాయులు సనత్ కుమార్, సూరమ్మ, ప్రవీణ, బి శ్రీనివాస్ ,పుల్లయ్య, భాస్కర్, నర్సిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాగేశ్వరరావు, వీరస్వామి, ఉపాధ్యాయులు ఏడుకొండలు, అమూల్య, నాగమణి, గోపి, ఓంకారు, నాగార్జున ,ఉపేందర్ , సి ఆర్ పి నందిగామ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ను జిల్లా లో అగ్ర స్థానంలో నిలుపుదాం



**కోదాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ సహకారం తో కోదాడ పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఆమె పదవీ బాధ్యత లు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ తనకు మునిసిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ లకు ఋణ పడి ఉంటానన్నారు. అందరి సహకారం తో కోదాడ మున్సిపాలిటీని ను అభివృద్ధి లో జిల్లా లో అగ్ర స్థానంలో నిలుపుతామన్నారు. పట్టణ అభి వృద్ధిలో పాలక వర్గం భాగ స్వాములు కావాలన్నారు. పట్టణం లో మౌలిక సదుపాయాల కల్పన కు నిధులు మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రజలు తమ సమస్యల ను వార్డు కౌన్సిలర్ ల ద్వారా తమ దృష్టి కి తేవాలన్నారు. అధికారులు సమస్యల పై వెంటనే స్పందించాలన్నారు . కాగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ కుసుమ వెంకట్ రత్నం బాబు, వైస్ చైర్మన్ దేవర పల్లి మల్లేశ్వరి లను ఎమ్మెల్యే గజ మాల తో సత్కరించారు. చైర్మన్, వైస్ చైర్మన్ లకు మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, , కౌన్సిలర్ లు, నాయకులు, అభిమానులు, కార్య కర్తలు తది తరులు శుభా కాంక్షలు తెలిపారు.

## కృత్రిమ మేధస్సు పై అవగాహన కార్యక్రమం

**... కోదాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**



కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కళాశాల ప్లేస్మెంట్ సెల్, మ్యాజిక్ బస్సు ఆధ్వర్యంలో ఐబీఎం కంపెనీ సహకారంతో తృతీయ సంవత్సర విద్యార్థులకు సోమవారం ఏఐ మీద రెండు రోజుల వర్క్ షాపు నిర్వహించడం జరిగింది. మొదటిరోజు ఏఐ నిపుణులు, రిసోర్స్ పర్సన్స్ కంప్యూటర్లో ఏఐ టూల్స్ ను ఉపయోగించి ఏ విధంగా వర్క్ చేయవచ్చు, ఆ టూల్స్ పట్ల హ్యాండ్ ఆన్ ప్రాక్టీస్ చేయించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్స్ కోఆర్డినేటర్ జి సైదులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి హడసా రాణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, నిర్మల కుమారి, టి రాజు వి శ్రీలక్ష్మి, మల్లయ్య, సాయి రాఘవేంద్ర లు పాల్గొన్నారు.




## మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు షురూ



**నడిగూడెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

:మండలంలోని చెన్న కేశవాపురం గ్రామంలో వివో భవనం (పొదుపు మహిళా బృంద సమావేశ మందిరం) నిర్మాణ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్ ప్రారంభించారు. మహిళా సమాఖ్య సభ్యులు సమావేశాలు నిర్వహించుకునేందుకు, విధుల నిర్వహణకు ఈ భవనం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మైసూర్ నాయక్ పంచాయతీ రాజ్ ఏఈ లావణ్య ,వెలుగు సీసీ మహేష్ ఉపసర్పంచ్ కటికల పుల్లయ్య వార్డు సభ్యులు పప్పుల ఉపేందర్, పప్పుల ఉమ, పచ్చిగోళ్ళ స్వరూప, దార విజయ, కలకొండ. మనోజ్, సంకోజు కర్ణాచారి, శివరాత్రి వీరబాబు గ్రామ సంఘ బంధం అధ్యక్షులు సంకోజు శ్రీలత, సంకోజు జ్యోతి, భీమల్ల రేణుక, దాసరి నాగరాణి, మేకల స్రవంతి . , గ్రామ పెద్దలు గుజ్జర్లపూడి అర్జున్ రావు, సంకోజు జానయ్య, పంచాయతీ కార్యదర్శి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

:మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు కేంద్రాల్లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ల నియామకం పూర్తయింది. ఇన్విజిలేటర్లను కూడా నియమించారు. ఏ, బి, సి సెట్స్ ప్రశ్నాపత్రాలు స్థానిక పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. గురుకుల కళాశాల, జూనియర్ కళాశాల, కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థులు ఈ కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరగనున్నాయి. హాల్ టికెట్లు ఇంటర్ బోర్డు వెబ్సైట్లో అందుబాటులో ఉంచారు. కళాశాలలకు కూడా పంపారు. విద్యార్థులు ఆయా కళాశాలలో హాల్ టికెట్లను తీసుకుంటున్నారు. పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

## రణభేరి విజయవంతం చేయాలని ప్రచారం

**నడిగూడెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

ఈనెల 24న సూర్యాపేటలో నిర్వహించే రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖదిజ్ఞాసి నోసిన కోటయ్య అన్నారు. మండలంలో పలు గ్రామాలలో సోమవారము కరపత్రాలను, వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టి, బీసీలంతా ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. జై భారత్ సామాజిక విప్లవ రణభేరి ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. ఈ మేరకు కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు కోటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

**చిలుకూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

చిలుకూరు మండలంలోని సీతారామపురం, నారాయణపురం శీతల తండా, దూదియా తండా, రామాపురం, చిలుకూరు, జానకి నగర్, రామచంద్ర నగర్ గ్రామాలలోని నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో గిరిబాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగస్వాములై మీ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ముక్క పాటి నరసింహారావు, టి వో టి లు, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ గిరిజనులకు ఆదర్శప్రాయుడు

.. ఎంపీ రఘువీర్ రెడ్డిహాలియాలో రూ.2కోట్ల రూపాయలతో నిర్మించిన బంజారా భవన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్

హాలియా ప్రభాతవార్త ఫిబ్రవరి 23



గిరిజనులకు సంత సేవాలాల్ మహారాజ్ అత్యంత ఆదర్శప్రాయుడని బంజారాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా ప్రభుత్వం సేవలాల్ మహారాజ్ మఠాన్ని నిర్మించనున్నట్లు నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి తెలిపారు. సంత్ సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా సోమవారం హాలియాలోని బంజారా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బంజారాల అభివృద్ధికి తమ తండ్రి రాష్ట్ర మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా మద్దిమడుగులో బంజారాల ఆరాధ్య దైవం దేవాలయ నిర్మాణం కోసం 18 ఎకరాలు కేటాయింపు మరో నాలుగు రోజుల్లో సీఎం చేతుల మీద శంకుస్థాపన కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకుముందు హాలియాలో రూ.2 కోట్ల రూపాయల ఖర్చుతో నూతనంగా నిర్మించిన బంజారా భవనాన్ని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవాసాదు ఆంగోతు భగవాన్ నాయక్ ఆధ్వర్యంలో బోగ్ భండార్ ఏర్పాటుచేసి సంతు సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే జైవీర్ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గిరిజన తండాల అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు తాను చేపట్టిన గిరిజన చైతన్య యాత్రకు గిరిజనుల నుండి తమకు ఆత్మీయ అభిమానాలు అందించినట్లు తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. గిరిజనులు బంజారా భవనానికి రావడానికి కల్వర్టు ఏర్పాటు చేయాలని కోరగా సీసీ రోడ్డు నుంచి బంజారా భవనానికి రావడానికి కావలసిన కల్వర్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దనావత్ భాస్కర్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్ తహసీల్దార్ రఘు ఆల్ ఇండియా బంజారా సంఘం అధ్యక్షుడు ఇస్లావత్ రామచంద్రనాయక్ ఉపాధ్యక్షుడు బాణావత్ బాబురావు నాయక్ పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి కాకునూరు నారాయణ భారతీయ రాజ్యనాయక్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవి నాయక్ కోశాధికారి సక్రు నాయక్ కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, గొడవర్తి రాజా ప్రసాద్, భిక్షా నాయక్, రవి నాయక్ కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్, చెరుపల్లి ముత్యాలు నకరికంటి సైదులు చిట్టిపూలు కరుణాసాగర్ కుకడాలఆంజనేయులు పిల్లి ఆంజనేయులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

హాలియా ప్రభాతవార్త ఫిబ్రవరి 23

హాలియా పట్టణ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామం వద్ద ఏర్పాటుచేసిన నూతన వెంచర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాలియా పట్టణ అభివృద్ధిలో తమ తండ్రి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పరిచారని వచ్చే పదేళ్లలో హాలియాను మరింత అభివృద్ధి పరిచేందుకు వ్యాపార, నిర్మాణ సంస్థలు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ అన్ని అనుమతులు పొందిన తర్వాతనే గేటెడ్ కమ్యూనిటీలు, వెంచర్లు ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎటువంటి అనుమతులు లేకుండా అధికారులను, ప్రజాప్రతినిధులను ఇబ్బంది గురి చేయకుండా వ్యాపారులు సహకరించాలన్నారు. పేద ,మధ్యతరగతి కుటుంబాలకు ఇంటి నిర్మాణం చేసుకునేందుకు తగిన బడ్జెట్ లో అన్ని అనుమతులతో ఇళ్ల నిర్మాణాలు జరగాలని రిజిస్ట్రేషన్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యాజమాన్యాలు అన్ని అనుమతులు పొందాలన్నారు. కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి సర్పంచ్ అలుగుల బ్రహ్మానంద రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు రెక్కల సుధాకర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ సజ్జల రఘుపతి రెడ్డి ఆలంపల్లి నరసింహ, యాదా ఈదయ్య యాద సత్యనారాయణ, ఉప సర్పంచ్ గోవర్ధన్ ,చీదల్ల లింగయ్య, వీరమల్ల కృష్ణయ్య వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షి ంచాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం హాలియాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న నేటికీ దళిత, గిరిజన, మైనార్టీ, బడుగు బలహీన వర్గాలపై దాడులు, హత్యలు అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణలు కొనసాగుతున్నాయని, పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టంచడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు. దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, చెల్లిస్తాం కానీ రషీద్ ఇవ్వండని అడిగినందుకు సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే యువకుడిని చితక బాధారని చెప్పారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి, భార్య మోనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క డానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారన్నారు. ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు. సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని, ఈ ఘటనలో పాల్గొన్న వాళ్లందర్నీ తక్షణమే అరెస్టు చేయాలని లేని ఎడల కెవిపిఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు కారంపూడి ధనమ్మ, వ్యాకస జిల్లా సహాయ కార్యదర్శి జటావత్ రవి నాయక్, కెవిపిఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున దోరేపల్లి మల్లయ్య, రజక సంఘం జిల్లా నాయకులు రెబెల్లి వెంకటేశ్వర్లు, మేకల వెంకన్న, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు తరి రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, , పొదిల వెంకన్న, వర్షిత్, అనుముల దుర్గయ్య ఖమ్మంపాటి సైదులు అనుముల అనిల్ జానకి రాములు గోలి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# నాగార్జున సాగర్ వార్త



## రజకుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

పెద్దవూర ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



నాగర్ కర్నూల్ జిల్లాలో బ్రహ్మోత్సవాలకు వెళ్తున్న రజకులపై దాడి చేసి పసిపాపను చంపిన బాధ్యులను కఠినంగా శిక్షి ంచాలని మండల రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులపై దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షి ంచాలని కోరారు. రజక వర్గానికి చెందిన చిన్నారి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల రజక అధ్యక్షుడు వూర శేకర్, మూడవ వార్డు సభ్యుడు బొడ్డువెంకట్, వూర సైదులు, వాసువేణి, బాలు, పూర్ణయ్య, మల్లి, వెంకన్న, లింగయ్య, ఎల్లేష్, మురళి, నరహరి పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం



గుర్రంపోడు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

:గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అన్నారు. గుర్రంపోడు మండలంలోని తేనేపల్లి తండా నుంచి సుల్తాన్‌పురం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, గాలి రవికుమార్, చనమల్ల జగదీశ్వర్ రెడ్డి, సూదిని జగదీశ్వర్ రెడ్డి, జాలచిన సత్తయ్య, కుప్ప అమరేందర్, సర్పంచులు జాల యాదయ్య, వడ్ద్య రజిత జవహర్ లాల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ బోగ్ బండార్ వేడుకలు

హాలియా (తిరుమలగిరి సాగర్) ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :

మండల పరిధిలోని తునికినూతల తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ వేడుకలు స్థానిక సర్పంచ్ జాటావత్ బొడ్కా బిచ్చు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతను హిందూధర్మం గొప్పతనం ధర్మం జ్ఞానం సంప్రదాయం లను బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు పెద్దలు బాలకృష్ణ పట్నాయక్ మాజీ సర్పంచ్ లాలు మాజీ ఎంపిటీసీ లీమా పూజారి మనియా నాగరాజు నాయక్ రేడియా నాయక్ పూరా తదితరులు పాల్గొన్నారు



# ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం

**చండూరురూరల్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:**

చండూరు మండలంలో గల కస్తాల గ్రామానికి చెందిన బొమ్మరబోయిన మల్లయ్య 5వ వర్ధంతిని సందర్భంగా కుటుంబ సభ్యులు,సమాచారహక్కు పరిరక్షణ సమితి,ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో కస్తాల పరిసర గ్రామాల ప్రజలకు కామినేని ఆసుపత్రి సహకారంతో సోమవారం ఉచిత మెగా వైద్యశిభిరంను నిర్వహించారు.వైద్యశిభిరాన్ని బొమ్మరబోయిన మల్లయ్య సతీమణి బొమ్మరబోయిన జయమ్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా జయమ్మ,ఆమె కుటుంబ సభ్యులు,సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డాక్టర్.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్‌లు మాట్లాడుతూ గ్రామ,పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసహాయం అందించాలనే ఉద్దేశంతో వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఫ్లోరోసిస్ ప్రాంతమైన నల్గొండ జిల్లా



కస్తాల గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్యసహాయం అందించాలని బొమ్మరబోయిన మల్లయ్య జ్ఞాపకార్ధంగా ఏర్పాటు చేశామని చెప్పారు.ఈ శిబిరంలో జనరల్ పిజిషన్,కంటివైద్యం,ఎముకల వైద్యం,దంత వైద్యం,నరాలవ్యాధి,గుండె సంబంధిత వైద్య నిపుణులు పరీక్షలు చేసి,ఉచితంగా మందులు పంపిణి చేశారు.మరిన్ని వైద్యసేవలు అవసరమైన పక్షంలో నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రిలో



ట్రీట్మెంట్ అందిస్తారని తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ తోకల వెంకన్న, మండల విద్యాధికారి సుధాకరరెడ్డి,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.గణశ్యామ్,ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ కోఆర్డినేటర్లు డా.మారం వెంకటరమణారెడ్డి,డా.మ్యాచెందర్,డా.రాజు, డా.ప్రవీణ్,కామినేని వైద్యులు డా.విష్ణప్రియం,డా.మురళి,ప్రొఫెసర్ డా.శ్రీనివాస్,ప్రొఫెసర్ జ్యోతి,ఆనంద్,కుటుంబ సభ్యులు బొమ్మరబోయిన సైదులు,బొమ్మరబోయిన నాగార్జున, రమేష్,రాజు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మహిళా సమైఖ్య భవనానికి శంకుస్థాపన



**చండూరురూరల్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:**

చండూరు మండలంలోని కస్తాల గ్రామపంచాయితీ పరిధిలోని 8వ వార్డులో మహిళా సంఘం భవనానికి సోమవారం గ్రామ సర్పంచ్ లేదన్న సత్యనారాయణ గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సమాఖ్య భవనం నిర్ణయాధికార కేంద్రాలుగా ఎదగాలని,మహిళలకు గౌరవం, భద్రత,ఆత్మవిశ్వాసం పెంపొందాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కట్ట స్వర్ణ నరసింహ్మా,సిపిఐ సీనియర్ నాయకులు కట్ట యాదగిరి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు గంట రమేష్,కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కల్మికొండ మల్లేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల సాగర్‌రెడ్డి,సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి జోగు రమేష్ , వార్డు మెంబర్లు కట్ట సైదులు,దోనాల శ్రీనివాసరెడ్డి,మెరుగు అంజయ్య,గురుజాల రమ్య స్వామి,బండి శోభాశేఖర్,ఆమలూరి అశోక్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు కట్ట బిక్షం, గంటెకంపు అశోక్,దాసరి వెంకన్న,గ్రామ ఇంచార్జ్ కార్యదర్శి అశోక్ రెడ్డి,మహిళాసంఘం సభ్యులు,లీడర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

కోదాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :



మండల పరిధిలోని దొరకుంట గ్రామం వద్ద జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ నుండి హైదరాబాదు వైపుకు వెళుతున్న కారు ముందు టైరు పేలిపోవడంతో వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ఆ కారు డివైడర్ను దాటి ఎదురుగా వస్తున్న ఒక కారును ఢీకొట్టింది ఈ ఘటనలో విజయవాడ వైపుకు వెళుతున్న కారులో ప్రయాణిస్తున్న ఉప్పెల్లి సత్యం బాబు( 53) అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం వారిని పోలీసులు హైదరాబాదుకు తరలించారు. సత్యంబాబు ప్రయాణిస్తున్న కారు డ్రైవర్ కు కాలు చెయ్యి విరిగినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద కారణంగా జాతీయ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించగా పోలీసులు తగిన చర్యలు తీసుకొని ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

## విద్యార్థినులకు ఫ్యాడ్లు పెన్నుల బహుకరణ

మునగాల ,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో చదువుతున్న ఇంటర్ విద్యార్థినులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా బండిపాలెం గ్రామానికి చెందిన తాళ్లూరి నర్సింహారావు ఫ్యాడ్లు పెన్నులు, స్కేలను సోమవారం బహూకరించారు. విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు ఓరుగంటి రవి చొరవతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రత్యేక అధికారిని సునితారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు సుమారు 2500 రూపాయల విలువ చేసే పరీక్ష సామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు జ్యోతి, భూలక్ష్మి, రజిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యం



**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం అని నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి అన్నారు.సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం దేవరకొండనియోజకవర్గం ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో పార్టీ శ్రేణులు ఐకమత్యంతో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో గౌరవ అతిథులుగా టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోలంపల్లి అశోక్‌కుమార్,కాణిపాకంబోర్డు మెంబర్,బిసిసెల్ అధ్యక్షుడు శ్రీపతి సతీష్‌కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవులు పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో అన్ని మండలాల పార్టీ కమిటీ సభ్యులను ఎంపిక చేసినట్టు,పార్టీ అధిష్టానం అనుమతి అనంతరం మండలకమిటీలను అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల రమేష్,డాక్టర్ విజయ్‌కుమార్,సీత సీతారాములు,ఏలేటి నరసింహ,గడ్డం శ్రీధర్ బోడ ధనయ్య,దోటి సంతోష్,శ్రీధర్,కనకాచారి,గిరి,సక్రు నాయక్ టిఎన్ఎస్ఎఫ్ నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే ధ్యేయం గా పనుల నిర్వహణ

**ము నగాల ,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని గ్రామ సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య అన్నారు. ఆమె మాట్లాడుతూ నర్సింహులగూడెం గ్రామ అభివృద్ధి సమిష్టి సహకారంతో పనులను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ, త్రాగు నీటి సమస్య , అట్లాగే ముస్లిం సోదర సోదరీమణుల అంత్యక్రియలకు కబ్రస్థాన్ (శ్మశానవాటిక) లో కంప చెట్లు తొలగించక పోవడం, వ్యవసాయ చేలకు వెళ్లే డొంకలు, విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. స్థానిక ఎన్నికల ముందు ఇచ్చిన హామీల లో భాగంగా సోమవారం పలు గ్రామ అభివృద్ధి కార్యక్రమాల ను చేపట్టారు. దీని లో భాగంగా ముత్యాలమ్మ తల్లి డొంక, అవసరం అయిన చోట విద్యుత్ వైరు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫరాల ను నూతనంగా నిర్మిస్తున్నామని తెలిపారు . వేసవి కాలాన్ని దృష్టి యందించుకొని చుకొని ప్రజలకునీటి కొరత రాకుండా నూతనంగా బోరు వేయించడం జరిగిందని అన్నారు.నాగార్జున నగర్ లో ముస్లింల మత గురువులు ఉండడానికి ఒక గది నీ నిర్మిస్తామని, అభివృద్ధిలోభాగంగా సోమవారం ముస్లింల యొక్క కబరస్తాన్ (శ్మశానవాటిక)లో ఉన్నటువంటి కంపచెట్లను తొలగించే కార్యక్రమాన్ని ఆమె చేపట్టారు. కబ్రస్థాన్ చుట్టూ ప్రహరీగోడ నిర్మిస్తానని తెలియజేశారు .ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ సీతారాములు, మాజీ యంపిటిసి విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ కొండారెడ్డి,వార్డు సభ్యులు, సింగిల్విండో డైరెక్టరు వెంకట్ రెడ్డి, ముస్లిం పెద్దలు,ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలిమిషన్ కార్మికుడికి ఆర్థిక సహాయం



**చండూరురూరల్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:**

చండూరు మండలలో గల గుండ్రపల్లి గ్రామానికి చెందిన పట్ల వెంకన్న గాలిమిషన్ పెట్టుకొని రోజువారీగా జీవనం సాగించే కార్మికుడు.వెంకన్నకు సరైన వసతి సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాసాల జనార్ధన్‌రెడ్డి సోమవారం వెంకన్నకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు ఉన్నంతలో పేదవారిని ఆదుకోవడమే ధ్యేయంగా ముందు సాగుతానన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమణి శ్రీనివాస్ , కాసాల పాండురంగారెడ్డి, కట్కూరి రంగారెడ్డి, భూతరాజు జంగయ్య,వందనపు నరేందర్, భూతరాజు లింగయ్య,భూతరాజు శేఖర్,వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

## చిట్యాల ఎంపీడీఓ ఎస్వీ జయలక్ష్మీ

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని చిట్యాల ఎంపీడీఓ ఎస్వీ జయలక్ష్మి అన్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీఓ అనుముల కోటేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం లతో కలిసి ఆమె సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రెండో విడత శిక్షణలో భాగంగా తొమ్మిది గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు ఈ నెల 27వ తేదీ వరకు ఐదు రోజులపాటు సమగ్ర శిక్షణ అంద జేస్తున్నా మని తెలిపారు. వార్డు సభ్యులు పంచాయతీరాజ్ చట్టం నిబంధనలు, గ్రామ అభివృద్ధి పనుల పర్యవేక్షణ, గ్రామసభల సమర్థవంతమైన నిర్వహణ, అభివృద్ధి పథకాల అమలు విధానం, ఆర్థిక లావాదేవీల నిర్వహణ, రికార్డుల



నిర్వహణ తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. శిక్షణ ద్వారా వారి హక్కులు, విధులు, అధికార పరిధి, పరిపాలనా వ్యవస్థపై స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని గ్రామాల పురోగతికి తమ వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని వార్డు సభ్యులకు ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండ్రాంపల్లి సర్పంచ్ బత్తుల లక్ష్మిప్రసన్న నర్సింహ గౌడ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, శిక్షకుడు మొహమ్మద్ యూసుఫ్, వివిధ గ్రామపంచాయతీల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో పసిపాప మృతికి కారణమైన వ్యక్తులని అరెస్ట్ చేయాలి.

## నకిరేకల్ లో ప్రజా సంఘాల నిరసన



**నకిరేకల్ .ప్రభాతవార్త . ఫిబ్రవరి 23** నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో ఒక చాకలి, ౖ సామజిక వర్గానికి చెందిన రెండు నెలల చిన్నారి మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ సంఘటనను నిరసిస్తూ, ఈ రోజు నకిరేకల్ సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యానర్ తోనిరసన నిర్వహించడం జరిగింది.ఈ నిరసనలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

నిరసనకారులు మాట్లాడుతూ, దళితుల, బహుజనుల ప్రాణాల పట్ల ఉన్న నిర్లక్ష్ ధోరణి అని తీవ్రంగా విమర్శించారు. ఈ ఘటనలో ఇప్పటివరకు: శీది/శీగి (శ్బ్ఋ ౖ త్బ్ఋఋ) త్మ్రి కింద కేసులు నమోదు చేయకవడం బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకపోవడం ఇవన్నీ రాజ్యాంగ విరుద్ధ చర్యలుగా ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై తక్షణమే శీది/శీగి (శివీతి) త్మ్రి కింద కేసులు నమోదు చేయాలి అగ్రకులానికి చెందిన నేరస్థులందరినీ వెంటనే అరెస్ట్ చేయాలి బాధిత కుటుంబానికి కనీసం 25 లక్షల పరిహారం ప్రకటించాలి సంబంధిత అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి ఘటనపై న్యాయ విచారణ ప్రకటించాలన్నారు:"శీది/శీగి చట్టం అమలు కాకపోతే రోడ్ల మీద పోరాటమే మిగులుతుంది. ఇది చివరి హెచ్చరిక" అని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రకటించింది. ఈ నిరసన పి వై యల్ రాష్ట్ర నాయకులు ఇందూరు సాగర్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా కోశాధికారి గజ్జి రవి, బహుజన మహాసభ నాయకులు కాశీరాం, బొల్లికొండ లింగన్న, దళిత సంఘం నాయకులు కీరన్, రజక సంఘం నాయకులు యాసరపు శంకర్, చెరుకు ఉపేందర్, విక్కీ రాము, జానపాటి దేవయ్య,ఎశారపు శ్రీకాంత్,పి డి ఎస్ యూ నాయకులు చెరుకు సైదులు, పివై యల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు, నాయకులు దైద ఆనంద్, గుత్త వెంకట్ రెడ్డి, పుణ్యమోతి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

చిట్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మున్సిపాలిటీని ఎనిమిదవ వార్డులో గత కొంతకాలంగా పొంగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆ వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్ పరిష్కారం చూపారు. సంజీవ నగర్ లో ఆ వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్ మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సహాయంతో జెసిబి తో సోమవారం పనులు చేయించారు. సెప్టిక్ ట్యాంకర్ ద్వారా మురుగునీటిని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి కౌన్సిలర్ సొంత నిధులు తో పనులు చేయించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శేపూరి యాదయ్య, పాల సహకార సంఘం చైర్మన్ జిట్టా రవి, అమరోజు మదన్, బోయ సురేష్, జిట్ట సాయి, జిట్ట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహ కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23** మండలంలోని అక్కేనేపల్లి గ్రామానికి చెందిన నర్సింహా చారి అనారోగ్యంతో అకాల మరణం చెందారు. సోమవారం గ్రామ సర్పంచ్ సిరబోయిన నాగరాజు యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 5,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులు చెల్లించిన సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



సమాజ సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుండే తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. 39 మంది పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులను స్వయంగా చెల్లించారు. విద్యార్థుల భవిష్యత్తు విద్యపై ఆధారపడి ఉంటుందని, డబ్బుల కొరత వల్ల ఎవరూ చదువు ఆపకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు సంజయ్ దాస్ గౌడ్ తెలిపారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఇది పెద్ద ఊరట కలిగించే నిర్ణయమని స్థానికులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంజయ్ దాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమలో ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీల, బాదం బిక్షపతి, తెలంగాణ ఉద్యమ నాయకులు జోగు లింగస్వామి, జిట్ట మల్లేష్, ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, నర్రా సరళ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ అన్నారు. చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఆగ్రామ వార్డు సభ్యుడు తర్ర వెంకటేశం రూ.3 వేలతో కొనుగోలు చేసిన క్రీడా పరికరాలను సర్పంచ్ మహేష్ గౌడ్ చేతుల మీదుగా సోమవారం విద్యార్థులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వార్డు సభ్యుడు తర్ర వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గరిషె అంజయ్య, ఉపాధ్యాయులు సరిత, అనసూయ, అంగన్వాడీ టీచర్లు హంసమ్మ, ధనలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాంశాలలో నైపుణ్యాభివృద్ధి కోర్స్

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23



దేశంలో మరెక్కడా లేని, వివిధ క్రీడాంశాల పై అవగాహన కల్పించేందుకు నైపుణ్య అభివృద్ధి కోర్సు ను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో వినూత్నంగా ప్రవేశపెట్టారు. ఈ కోర్సు లో భాగంగా ప్రధాన క్రీడాంశాలు,వాటి విధి విధానాలు,పాఠ్యాంశాలుగా బోధించడంతోపాటు ప్రత్యక్ష శిక్షణ సైతం ఇవ్వనున్నట్లు వ్యాయామ అధ్యాపకులు డా మురళి, డా వై శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఇంజనీరింగ్ విద్యార్థులకు వాలీబాల్ పై అవగాహన కల్పనతో స్కిల్ డెవలప్మెంట్ కోర్సు ను అధికారికంగా ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.

# పాస్టర్ కు నివాళులు అర్పించిన ప్రముఖులు

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23** నార్కెట్పల్లి పట్టణానికి చెందిన చర్చి పాస్టర్ జయరాజు ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆయన దశదినకర్మ సందర్భంగా సివి ప్రముఖులు, నాయకులు పెద్ద ఎత్తున ఆయనకు నివాళులు అర్పించారు. ఆనంద్ చిత్ర కథానాయకులు రాజా శ్రీను, మహేష్,శంకర్,దేవేందర్, రాజు, 13వ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్, రాజు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరమాత్ముని సన్నిధిలో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన ఆలయ కమిటీ

**మోత్కూర్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**

మోత్కూర్ మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని సోమవారం స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న రామనరసయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్నతో పాటు నూతనంగా ఎన్నికైన 12 మంది కౌన్సిలర్లను ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. సన్మానం పొందిన వారిలో కురిమిళ్ళ ప్రమీల, కొండ శోభ సోమల్లు, సుల్తాన్ స్వామి, మొగుళ్ల అనురాధ, ఘనగాని శైలజ నరసింహ, పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, బీసు శ్రీకాంత్ గౌడ్, నల్ల మధు, మెంట రమణ నాగేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పట్టణ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా



సమస్యల పరిష్కారానికి నూతన పాలకవర్గం అంకితభావంతో పనిచేయాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అరవింద్ రాయుడు, బయ్యని రాజు, బుర్ర యాదయ్య, బుర్ర కృష్ణ, ఉయ్యాల అంజయ్య, బుర్ర నర్సయ్య, బీసు యాదగిరి, కోల శీను, తొట్ల యాదగిరి, గుండు శీను, మందుల సురేష్, శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పర్యవేక్షణ లేక ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు

**మోత్కూరు రూరల్ ఫిబ్రవరి 23(ప్రభాతవార్త):**

పర్యవేక్షణ కరువై పిట్రోల్ బంకుల్లో కనీస వసతులు లేక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, కనీస వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలోని శ్రీసాయి గాయిత్రి పిట్రోల్ బంకును సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీసాయి గాయిత్రి పెట్రోల్ బంకులో ఏలాంటి కనీస వసతులు వినియోగంలో లేవని, పెట్రోల్ కోసం వచ్చే వినియోగదారులు కరెంట్ లేక పోవడంతో (జనరేటర్ వినియోగంలో లేక) కరెంటు వచ్చేవరకు దాదాపు (అర్ధగంట గంటవరకు ) వినియోగదారులు నిరీక్షణ చేయవలసి వస్తుందని అన్నారు. పెట్రోల్ బంకుల్లో జనరేటర్, గాలి పంపు, మరుగుదొడ్లు, మంచినీరు లాంటి కనీస వసతులు కల్పించాలని ప్రభుత్వ నిబంధలు ఉన్నా, బంకుల యాజమాణ్యాలు పట్టించుకోవడం లేదని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నామమాత్రంగా ఉన్నా, నిరూపయోగంగా ఉండటంతో వినియోగదారులు ఇబ్బందులకు గురివుతున్నారని, నిరక్ష ్యంగా వ్యవహారిస్తున్న బంకు యజమానుల పై చర్యలు తీసుకోవడతో పాటు, కనీస వసతులు కల్పించేలా అధికారులు పర్యవేక్షంచాలని కోరారు.

## సమైక్య భవ్నన శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**మోత్కూర్ రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

మోత్కూరు మండలం దాచారం గ్రామంలో నూతనంగా నిర్మించు గ్రామ సమైక్య భవన నిర్మాణ కు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సోమవారం శంకుస్థాపన చేశారు. పది లక్షల రూపాయల నిధుల భయంతో నిర్మించే భవనానికి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల కట్టుబడి ఉండి సంక్షేమం ఒకపక్క అభివృద్ధికి పెద్ద పీట వేసుకుంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. సమాజంలో మహిళలు పాత్ర ఎంతో ముఖ్యమైందని వారికి నిధులు కేటాయించడంలో ప్రభుత్వం వెనుకంజ వేయదని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు



ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కర్ణ జ్యోతి వీరేశం, పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజు గౌడ్ బొనిగ నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రం విడుదల

**మోత్కూర్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని సోమవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనసయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్నలు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ, ఈ నెల 2వ తేదీ నుంచి 10వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల వివరాలను వెల్లడిస్తూ, 2వ తేదీ సోమవారం తెల్లవారుజామున 4:10 గంటలకు స్వామివారి కళ్యాణోత్సవంతో వేడుకలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మంగళవారం పోలి కార్యక్రమం, బుధవారం గరుడసేవ, గురువారం హరికథా కాలక్షేపం, శుక్రవారం రథోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆదివారం 8వ తారీఖున అగ్నిగుండాల మహోత్సవం, సోమవారం భజన కార్యక్రమాలు నిర్వహించి, చివరి రోజు మంగళవారం



దీపోత్సవంతో ఉత్సవాలను ముగిస్తామని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కురుమళ్ళ ప్రమీల, కొండ శోభ సోమల్లు, సుల్తాన్ స్వామి, మొగుళ్ళ అనురాధ, ఘనగాని శైలజ నరసింహ, పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, బీసు శ్రీకాంత్ గౌడ్, నల్ల మధు, మెంట రమణ నగేష్, డాక్టర్ లక్ష్మీ ్మనరసింహారెడ్డి, పైల సోమిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు అరవింద్ రాయుడు, బయ్యని రాజు, బుర్ర యాదయ్య, బుర్ర కృష్ణ, ఉయ్యాల అంజయ్య, బుర్ర నర్సయ్య, బీసు యాదగిరి, కోల శీను, తొట్ల యాదగిరి, గుండు శీను, మందుల సురేష్, శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

**భువనగిరి రూరల్ (ప్రభాతవార్త):**

జిల్లా రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పక్కిర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన భారతీయ జనతాపార్టీ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చినా హామీలలో భాగంగా రైతు భరోసా నిధులు, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ, రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ,రైతులందరికి పెండింగ్లో ఉన్న బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని, వచ్చే రబీ సీజన్ పరిపంట కొనుగోలుకు ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లు చేసి తగినన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు., పాడి రైతులకు బాకీ పడిన పాల బిల్లు వెంటనే చెల్లించి మధర్ డైయిరీ ఆస్తులను కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, , కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కలభైరవ, పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, మాజీ పట్టణ అధ్యక్షులు పదరాజు ఉమా శంకర్ రావు, నర్సింహా చారి, నీలం రమేష్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు బాలశంకర్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ రావు పాల్గొన్నారు.






## మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

**మోత్కూర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



మోత్కూర్ మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిది ద్దడమే తన ప్రథమ ప్రాధాన్యతని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం మోత్కూర్ మున ్సపాలిటీ చైర్పర్సన్గా గడ్డం స్వప్న, వైస్ చైర్మన్గా పల్లెర్ల వెంకన్న పదవీ బాధ్యతలు స్వీకరించార ు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్పర్సన్ గడ్డం స్వప్న ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పట్టణాభివృద్ధికి సంబంధించి పలు ప్రతిపాదనలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టారు.ు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ, ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. జరిగిన కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు కురిమిల్ల ప్రమీల, కొండ శోభా సోమలు, సుల్తాన్ స్వామి, మొగుళ్ల అనురాధ, ఘనగాని శైలజ, పొన్నాల శ్రీవిద్య, బీసు శ్రీకాంత్, నల్ల మధు, కారుపోతుల వెంకన్న, మెంట రమణ, విజయోత్సవ ర్యాలీలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్ర గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముందల విమల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు అన్నెపు పద్మ, ఏపీ ఐ డీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ లక్ష్మీ ్మనరసింహారెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కి సతీష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా లో స్థానికులకు ఉచిత సౌకర్యం కల్పించాలి



**బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గూడూరు లో గల యాదగిరిహైదరాబాద్ టోల్ ప్లాజా లో స్థానికులకు చెందిన వాహనాలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరుతూ బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో టోల్ ప్లాజా మేనేజర్ చంద్రమోహన్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. బీబీనగర్ గ్రామస్తులకు ఫ్రీ పాస్ ఇవ్వాలని, ఎస్బిఐ బ్యాంకు సమీపంలో అండర్ పాస్ ఏర్పాటు చేయాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ఎయిమ్స్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు సర్వీస్ రోడ్డు ఇరువైపులా విద్యుత్ లైట్ ఏర్పాటు చేయాలని, తాహసిల్దార్ కార్యాలయం దగ్గర జాతీయ రహదారి నుండి సర్వీస్ రోడ్డుకు బైపాస్ ఇవ్వాలని, రోడ్డును వారానికి రెండుసార్లు శుభ్రపరచాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, ఆకుల రాజ్యలక్ష్మి ్మ రవీందర్, పంజాల ప్రవీణ్ గౌడ్, మంగ అశోక్, కట్ట వినోద్, నెల్లుట్ల శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్ గౌడ్, దేవరుప్పు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగదేవర జాతర

**మిర్యాలగూడ ప్రభాత వార్త**

యాదవ కులస్తుల అరాధ్యదైవమైన గంగదేవర (గంగమ్మ) జాతర సోమవారం మండలం పరిధిలోని గోగువారి గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తెల్ల వారు జామునే గజ్జెల లాగులు భేరి చప్పుల్లు నడుమ సంప్రదాయరీతిలో మహిళలు బోనం కుండలు గంపలతో అమ్మవారి ఆలయాణికి చేరుకున్నారు. గంగమ్మ దీవెనలతో 36 ఏళ్లుగా గ్రామస్తుల పాడిపంటలు వృద్ధి చెంది సుఖశాంతులతో ఉంటున్నారనిఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు గౌని గంగయ్యాయాదవ్, బొడ్డు సోమలింగంయాదవ్, జంగా స్వాములోరు యాదవ్ లు పేర్కొన్నారు. అనంతరం అమ్మవారి కి మేక పోతులు బలి ఇచ్చారు. జాతర సందర్భంగ సమీపంలో ఉన్న ఐలాపురం, అభంగాపురం, పెద్ద దేవులపలి, బాబుసాయిపేట, అన్నప్పరెడ్డి గూడెం, వేములపల్లి తదితర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ



కమిటీ ఆధ్వర్యంలో తాగునీటి వసతి, పారిశుద్య పనులను చేపట్టగా మిర్యాలగూడ పట్టణం లోని రమా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు, తెలంగాణ విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షురాలు డాక్టర్ రమాదేవి, వెంకటేశ్వర్లు యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు 30 కాటన్ల మంచి నీటి బాటిల్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మట్టపలి లింగయ్యయాదవ్, పగిడి సోమయ్య యాదవ్, మేకల గోపయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ప్రభోదనలు పాటించాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీ సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్ ప్రభోదనల మేరకు సత్యం అహింస మార్గం అనుచరిస్తూ ప్రజలు సుఖమయమైన జీవనం సాగించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు అన్నారు. సోమవారం సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఎంపీడీవో కార్యాలయం నుండి ప్రారంభించిన వారు సేవాలాల్ మహారాజ్ భవనం వరకు పట్టణంలో ర్యాలీగా తరలి వెళ్లారు. సంప్రదాయరీతిలో భోగ్ బండారో కార్యక్రమం జరిపి తీర్థ ప్రసాదం పంపిణిచేశారు. ఈ సందర్భంగా మినీ రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పశుపక్షాదులు, అడవుల సంరక్షణ కోసం సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి స్ఫూర్తి దాయకం అన్నారు. సేవాలాల్ బోధనలు అనుచరిస్తూ బంజారాలు ఐక్యంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. గిరిజన సంప్రదాయ వస్త్రదారణ డప్పు వాయిద్యాలు కోలాటం నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మున్సిపల్



చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ శిరీష నవీన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్, తాసిల్దార్లు జవహర్ లాల్ నాయక్, రాగ్య నాయక్, శ్రీనివాస్, నాగు నాయక్, రవితేజ, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు కొర్ర కృష్ణకాంత్ నాయక్ తిరుపతి నాయ క్ ఎం ఈ ఓ లు ధర్మానాయక్,రవి నాయక్,వెంకన్న నాయక్, సైదా నాయక్,లక్ష్మణ్ నాయక్, చత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ తీరుకు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు

### హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ ఉద్యమకారులు

**నాగార్జునసాగర్: ప్రభాతవార్త ఫిబ్రవరి 23**

నందికొండ మున్సిపాలిటీ లో తెలంగాణ ఉద్యమకారులు ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుడు హీరేకర్ రమేష్ జి మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టులో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ వేసిన పిటీషన్ ను పరిశీలించిన హైకోర్టు సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్యమకారులకు న్యాయం చేయాలని 250 గజాల ఇంటి స్థలంతో పాటు, 25 వేల రూపాయల ఫించను మరియు శాసనసభ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ కూడా 8 వారాలలో నెరవేర్చాలని ఇచ్చిన తీర్పును తెలంగాణ ఉద్యమకారులందరూ స్వాగతిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో హైకోర్టుకు వెళ్లిన ఉద్యమకారుల జేఏసీకి సోమవారం హైకోర్టు నుంచి శుభవార్త రావడం చాలా సంతోషకరమైన విషయమని 12



సంవత్సరాల తర్వాత ఉద్యమకారుల కల నెరవేరబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ త్వరగా నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు సిరికొండ మధు, పందిళ్ళ సత్యనారాయణ, మంగళగిరి వెంకోజి, పాకా శివ నాగులు, సభావత్ చంద్రమోళి నాయక్, బోడ విజయ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గుర్రంపోడు మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**గుర్రంపోడు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

నల్గొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో"అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా గుర్రంపోడు మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నిరక్ష ్యల్ల, అతివేగం, ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన లోపం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. యువత అధిక వేగంతో వాహనాలు నడపడం వలన ప్రాణ నష్టం జరుగుతోందని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా శిక్షార్హమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, వాహనదారులు తమ వాహన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. పాఠశాలలు, కళాశాలలో, యువతకు గ్రామస్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీల సహకారంతో రోడ్డు భద్రతపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ప్రమాదవశత్తు గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్సగా తక్షణ చర్యలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై డాక్టర్లచేత సిపిఆర్ పై అవగాహన కల్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు, మల్లెపల్లి సీఐ నవీన్ కుమార్, గుర్రంపోడు ఎస్ఐ వెంకన్న, డిటిఆర్బి రిటైర్ సీఐ అంజయ్య స్థానిక ప్రజలు, యువత, ఆటో మరియు ఇతర వాహనదారులు, పాల్గొన్నారు.






# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రధానోపాధ్యాయురాలిపై ఎంఈఓ కు ఫిర్యాదు

**గుర్రంపోడు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

గుర్రంపోడు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్. సంధ్యారాణి 202526 కు సంబంధించిన ఆదాయ పన్ను రిటర్న్స్ దాఖలు చేయుటలో సి పి యస్ ఉపాధ్యాయులకు రావలసిన డీఏలలో జమ కాని వాటిని కూడా ఆదాయపన్ను రిటర్న్స్ లో చూపించవలసిందిగా వత్తిడి చేస్తూ వారు తీసుకువచ్చిన ఐటి ఫార్మ్స్ ను తిరిగి ఇచ్చేస్తూ నేను మీ బిల్స్ చేయను మీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోండి అని పరుషంగా మాట్లాడుతున్నారని యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యాధికారి నోముల యాదగిరికి ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంపై తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తో పాటు ఇతర ఉపాధ్యాయ సంఘాలు కూడా ప్రాతినిధ్యం చేసి ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలో జమ అయిన వాటినే తీసుకోవాలని డిటిఓ గారు ఎస్ టి ఓ గార్లకు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లుగా వివరించి, జమ కాని వాటిని తదుపరి ఆర్థిక సంవత్సరంలో చూపించే విధంగా డిక్లరేషన్ తీసుకుని బిల్స్ చేయుటకు అవకాశం ఉన్న కూడా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయుల ను మానసిక వేదనకు గురి చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు ప్రవర్తనను తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి సైదులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల అక్రమాలపై విచారణ జరిపించాలి.

**త్రిపురారం, ఫిబ్రవరి 23. ప్రభాతవార్త:.**



మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిర్వాహణలో క్షేత్రస్థాయి సిబ్బంది పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నందున వారిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి నట్లు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొప్పు సోమయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేస్తూ ఉపాధి హామీ పథకంలో క్షేత్ర, సాంకేతిక సహాయ కులు క్షేత్రస్థాయిలో పనులు జరగకుండా జరిగినట్లు రికార్డులు సృష్టించటంతో పాటు, పనికి వెళ్ళని వారికి తప్పుడు సంతకాలతో తప్పుడు మస్టర్లు సృష్టించి, వారికి మస్టర్ వేయడం, వెళ్లిన వారికి కూలీ డబ్బులు జమ చేయకపోవడం, తప్పుడు కొలతలతో నిధుల దుర్వినియోగం, అర్హులైన వారికి జాబ్ కార్డు ఇప్పించకపోవడం తదితర అవినీతి అక్రమాలకు పాల్పడి నిధులను దుర్వినియోగం చేసి విధులు పట్ల నిరక్ష ్యల్ల వ్యవహరించిన వారిపై శాఖా పరమైన విచారణ జరిపించి చట్ట రీ త్యా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మండల వెంకన్న తదితరులున్నారు.

# సీజ్ చేసిన వాహనాన్ని వేలము వేయబడును

**మోత్కూర్ రూరల్ ఫిబ్రవరి 23ప్రభాతవార్త:.**

బెల్లం పట్టివేత కేసులో సీజ్ చేయబడిన ఫోర్ వీలర్ వాహనాన్ని ఈనెల 26న అనగా గురువారం ఎక్సైజ్ స్టేషన్ మోత్కూర్ లో వేలంపాట నిర్వహించబడునని ఎక్సైజ్ రామచంద్రారెడ్డి తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఒక ప్రకటనలో ఆయన కోరారు.

## చిల్లేపల్లి మేజర్ 2 కాల్వలో రైతులు స్వచ్ఛందంగా నాచు తొలగింపు

**నేరేడుచర్ల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**



నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోనినేరేడుచర్ల మండలం చిల్లేపల్లి మేజర్2 కాల్వలో నాచు పేరుకొని పోవడంతో సోమవారం రైతులు స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో నాచు తొలగింపు పనులు చేపట్టారు, కాలువలో నాచు పేరుకొని పోయి సక్రమంగా నీరు సరఫరా కావడం లేదని నాచు తొలగించాలని ఎన్ఎస్ పి సిబ్బంది దృష్టికి తీసుకెళ్లగా నాచు తొలగించడానికి నిధులు లేవని తెలపడంతో కాల్వ పరిధిలోని రైతులు విరాళాలు సేకరించి ప్రొక్లైన్ తో నాచు తొలగించారు, ప్రతి సంవత్సరం నాచు పేర్కొని పోవడం సంబంధిత శాఖ వద్ద నిధులు లేకపోవడం తో తామే తొలగించుకుంటున్నామని రైతులు పేర్కొన్నారు, ఫతేపురం వైకుంటపురం తదితర చివరి భూముల రైతులకు నిరందక పోవడంతో నాచు తొలగించే పనులు చేపట్టారు,గతంలో ఈ మేజర్ ద్వారా సుమారు 3000 ఎకరాలు సాగు అయ్యేదని ప్రస్తుతం ఆయకట్టు పెరగడం కాలువలో తరచూ నాచు పేర్కొని పోవడం వలన సక్రమంగా నీరందడం లేదని రైతులు వాపోయారు, నాచు తొలగించే పనులను కమలానగర్ పెంచికల్ దిన రైతులు తాళ్ల సురేష్ రెడ్డి వీరమాచినేని కృష్ణయ్య చిలకరాజు లక్ష్మీనరుసు చొరవ తీసుకొని ఈ పనులు చేయించారు




## ఇంపాక్ట్ సర్టిఫికెట్ అందుకున్న కొత్త లక్ష్మణ్

**నేరేడుచర్ల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**



ఇంపాక్ట్ క్లబ్ నిర్వహించిన శిక్షణ పూర్తి చేసిన నేరడుచర్లకు చెందిన కొత్త లక్ష్మణ్ హైదరాబాదులోని హరిహర కళాభవన్ లో సర్టిఫికెట్ అందుకున్నారు, ఈ సందర్భంగా పలువురు వక్తలు తమ అనుభవాలను ఇతరులకు పంచుతూ ఇప్పటివరకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ శిక్షణ పూర్తి చేసి పాఠశాల విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురూజీ విశ్వనాథ్ , మాజీజెడి లక్ష్మీనారాయణ , నైనా జహ్వాల్, అమోక్ దేశపతి, ప్రమీలఅర్జున్ నల్గొండ రీజియన్ నుండి నేషనల్ ప్రెసిడెంట్ సాయి కిరణ్ అంజిరెడ్డి నారిజిస్టర్ రీజినల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత, సరిత భవాని బాలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రీయ లోక్ దళ్ జిల్లా అధ్యక్షునిగా సోమగాని నరేందర్ గౌడ్

**హుజూర్ నగర్ టౌన్ ఫిబ్రవరి 23, ప్రభాత వార్త :**



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ సోమగాని నరేంద ర్ గౌడ్ ను రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ ఎల్ డి ) పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ సోమ వారం ప్రక టించారు. హైదరాబాదు లోని రాష్ట్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడి గా నియామక పత్రం అందించి కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో క్షేత్రస్థాయిలో పార్టీని తీసుకెళ్లాలని, అన్ని మండల, గ్రామ కమిటీలను ఏర్పాటుచేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయిన సోమగాని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా, రైతు కార్మిక సమస్యల పరిష్కారానికై పోరా టం చేస్తూ ఆర్ ఎల్ డి పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్లు పెన్నులు పంపిణీ

**పాలకీడు,ఫిబ్రవరి,23, ప్రభాతవార్త**



పాలకీడు మండల కేంద్రంలో కస్తూరిభా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పాలకీడు 8,వ, వార్డు, నెంబర్, ఎస్ కె జానీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి చేశారు ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ, పరీక్షలు అనేవి జీవిత ప్రయాణంలో ఒక ముఖ్యమైన మెట్టు. విద్యార్థులు ధైర్యంగా, నిబద్ధతతో పరీక్షలు రాస్తే ఉన్నత ఫలితాలు సాధించగలరు” అని సూచించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి, భవిష్యత్తులో గొప్ప ప్రయోజకులుగా ఎదగాలన్నారు., పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రోత్సాహంగా పరీక్షా ప్యాడులను పెన్నులను బహుమతిగా అందజేశారు. జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాదించా లన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సుజాత,సామజిక కార్యకర్తలు, నాగరాజు, నవీన్, చంటి, పాఠశాల సిబ్బంది పాలుగోన్నారు.

## నార్కెట్పల్లి-మాండ్ర రోడ్డు విస్తరణ పనులు సమీక్షా

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23**

నార్కెట్పల్లి నుండి మాండ్ర వరకు రోడ్డు విస్తరణ పనులను దగ్గర నుండి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా, రోడ్డు పనుల కాంట్రాక్టర్ బొంత వెంకన్నతో మాట్లాడి, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయమని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటబావి గ్రామ పెద్దలు, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నేతలు సామ ప్రవీణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్లాన్ ప్రకారం, రోడ్డు విస్తరణ పూర్తి అయిన తర్వాత, ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మరింత మెరుగ్గా ఉండనున్నాయి.

## నేడు జాన్ పహాడ్ జవహర్ లిఫ్ట్ పనుల పరిశీలన చేయనున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పాలకీడు ఫిబ్రవరి,23, ప్రభాతవార్త**



పాలకవీడు మండలంలోని జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పరిశీలన నిమిత్తం మంగళవారం ఉదయం 1100 గంటలకు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి, కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి విచ్చేయుచున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు మాట్లాడుతూ మండల కార్యకర్తలు, నాయకులు ప్రజలు, రైతులు మిత్రులు అందరూ ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరు కాగలరు అని ఆయన అన్నారు.

## పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులుగా కొండ సైదులు

**గరిడేపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**



మండల గ్రామ పంచాయతీ కార్మికుల సిఐటియు అనుబంధ సంఘం అధ్యక్షులుగా కొండా సైదులు ఎన్నిక య్యారు. మండలంలోని అప్పన్నపేట గ్రామంలో యూనియన్ మండల మహాసభ రావుల వెంకన్న అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు అనుబంధ యూనియన్ నూతన కమిటీ అధ్యక్షులుగా కొండ సైదులు, ప్రధాన కార్యదర్శిగా అమర వరపు శ్రావణ్ కుమార్ ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ తెలిపారు. మొత్తం ఎనిమిది మందితో నూతన కమిటీని ఎన్నికైనట్టు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కొండ సైదులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ పేదలకు రూ 10వేల చేయూత

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ మున్సిపాలిటీ లోని 19వ వార్డులో అనారోగ్యం తో బాధపడుతున్న వల్లపుదాసు కోటయ్య, బత్తిని వెంకయ్య లను స్థానిక మిత్ర బృందం సభ్యులతో కలిసి 19 వ కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ సోమవారం పరామ ర్శించి, ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్క కుటుంబా నికి రూ 5వేలు ఆర్థిక సహాయా న్ని అందజేసారు. ఈ కార్యక్ర మంలో సయ్యద్ రఫీ, సైదా మేస్త్రి, మీరా, అలీ, బాబా, సలీం, షఫీ, పవన్, పొనుగుపాటి సత్య మయ్య, ఇమ్రాన్, సమీర్, నాగూ ల్ మీరా ఇతర ముఖ్య నాయకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25 న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



సీఐ చరమందరాజు

**హుజూర్నగర్ టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణం లోని టౌన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25 న అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని లైసెన్స్ డ్రైవర్లందరికీ ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ చరమందరాజు తెలిపారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని సిమెంట్ పరిశ్రమల ట్రాన్స్ పోర్ట్, లారీ అసోసియే షన్, ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్, క్యాబ్ఇతర డ్రైవర్లు కు ఈ శిబిరంలో అనుభవ జ్ఞులైన సీనియర్ కంటి వైద్య నిపుణు లతో వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు, కళ్ళ అద్దాలు ఇవ్వనున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కే.నరసింహ, కోదాడ డీఎస్పీ శ్రీనివాసరె డ్డి లు హాజరవుతారని తెలిపారు. ఈ అవకాశాన్ని డ్రైవర్లు అందరు సద్విని యోగం చేసుకోవాలని సీఐ కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ మోహన్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోవ్వొత్తులతో ప్రదర్శన



**నేరేడుచర్ల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించిన కారణం గా రెండు నెలల పసిబిడ్డని కాలు తో తన్ని చంపన ఘటన కు నిరసనగా నేరేడుచర్ల లోని ప్రధాన కోడలు వద్ద కోవొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు, ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ బీసీ జేఏసీ నాయకులు అవిరెండ్ల నాగేంద్ర బాబు పల్లెపంగు నాగరాజు రజక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొమరాజు లక్ష్మయ్య లాయర్ విశ్వనాధం తకెళ్ళ నాగార్జున రజక సంఘం నాయకులు నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

# యూరియా యాప్ రద్దు చేయాలని బిఆర్ఎస్ రాస్తారోకో

,రాజాపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ప్రభుత్వం తెచ్చిన యూరియా యాప్ తో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని యాప్ లో యూరియా సామాన్య రైతులకు బుక్ కావడంలేదని నిరసిస్తూ బిఆర్ఎస్ నేతలు గాంధీ చౌరస్తాలో సోమవారం రాస్తారోకో చేశారు. రాజాపేట లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహము ముందు రోడ్డుపై బైఠాయించి టిఆర్ఎస్ నాయకులు ప్రతినిధులు ప్రజలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ యూరియా యాప్ ద్వారా ఇబ్బంది జరుగుతున్నదని, ఈ యాప్ ను ఎత్తివేయాలని నేరుగా షాపులలోనే ఇవ్వాలని



నిరసన నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, పట్టణ అధ్యక్షుడు బెడద వీరేశం, మాజీ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ మదర్ డేరి డైరెక్టర్ చింతలపూరీ వెంకటరామిరెడ్డి, రఘునాథపురం సర్పంచ్, టిఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, అంకతి సుదర్శన్, బోగ హరినాథ్ , నాగపురి పుల్లయ్య, ఏం.నాగరాజ్, లక్ష్మణ్ నాయక్,మాజీ కొండారెడ్డి చెరువు కనకయ్య, కర్ల భాను రెడ్డి, కర్ణాకర్, కటకం వెంకటేశం, వరిమడ్ల బాలకృష్ణ, తుంగ అక్షయ్, మార్కశివ సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## దశావతారాల అలంకారాలలో ఆకట్టుకుంటున్న చిన్నారులు



యాదగిరిగుట్ట ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మో త్సవాలలో భాగంగా సోమ వారం స్వామి అమ్మవార్ల అలంకారాలకు, వాహన సేవలకు ముందు చిన్నారులు గత నాలుగు రోజులుగా వివిధ అలంకా రాలలో చేస్తున్న ప్రదర్శన భక్తులను ఎంతో ఆకట్టుకుం టున్నాయి. అలాగే చిన్నా రులు చేస్తున్న నాట్య ప్రదర్శన భక్తులను మంత్ర ముగ్దలను చేస్తుంది. సేవలకు ముందు చిన్నారులు నరసింహ ప్రదర్శన తో పాటు దశావ తారాల అలంకారా లను భక్తులను ఎంతో ఆకట్టు కుం టుంది. అలంకారా లలో ఉన్నటువంటి చిన్నారులతో స్థానికులు భక్తులు చాలా మంది ఫోటోలు దిగుతూ చిన్నారులను ప్రోత్సహి స్తున్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధికి వార్డు సభ్యులు కృషి చేయాలి.



తుర్కపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

గ్రామపంచాయతీలు అభివృద్ధికి వార్డు సభ్యులు కృషి చేయాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉప సర్పంచ్లు, వార్డు సభ్యుల రెండో విడత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధిపరిచే అనేక అంశాల గురించి నిర్వహించే శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ,జూనియర్ అసిస్టెంట్ జహంగీర్ ,సంతోష్ కుమార్ ,మాస్టర్ ట్రైనర్స్ ఎం సాయి కుమార్, ఎండి అల్తాఫ్, ఎల్ పవన్ కుమార్, బి గణేష్, దార మహేందర్, ఒగ్గు మధు, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు

## పోలీస్ క్రీడల్లో సత్తా చాటిన కానిస్టేబుల్ పావని

యాదగిరిగుట్ట ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త ):

నాల్గవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహించిన క్రీడల్లో భద్రాద్రి కొత్తగూడెం కు చెందిన వాసర్ల పావని అనేక మెడల్స్ సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. ప్రస్తుతం ఈమె యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు సిఐ భాస్కర్ ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సహచర పోలీసులు, అధికారులు ఆమెను



అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ఆమె సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణమని కొనియాడారు. కబడ్డీలో గోల్డ్ మెడల్, షాట్ పుట్ లో గోల్డ్ మెడల్, చేయి కుస్తీ పోటీలో గోల్డ్ మెడల్, వాలి బాల్ సిల్వర్,బ్యాడ్ మెంటెన్ బ్రాంజ్ మెడల్,ఉమెన్ డబుల్స్ బ్రాంజ్, మిక్స్డ్ డబుల్స్ ఓ బ్రాంజ్ మొత్తము ఆరు మెడల్స్ ని కైవసం చేసుకుంది. కాగా జమ్మూ కాశ్మీర్ లో నిర్వహించే కబడ్డీ పోటీలకు పావని ఎంపికవ్వడం పై ఆమె వర్షం వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన

తుర్కపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

దత్తాయ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 విద్యార్థులు సోమవారం గ్రామంలో నాలుగవ రోజు క్యాంపు నిర్వహించారు. ఇల్లు ఇల్లు తిరుగుతూ ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్లాస్టిక్ వల్ల భూమి కాలుష్యం, జల కాలుష్యం జరుగుతుందని గ్రామస్తులకు వివరించి ప్లాస్టిక్ను నివారించే విధంగా ప్రచార కార్యక్రమాన్ని చేస్తూ ప్లాస్టిక్ వస్తువులను గ్రామానికి దూరంగా వేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల కర్ణాకర్, ఎంఎస్ఎస్ క్యాంపు ఆఫీసర్ కనక బాలరాజు, వాలంటీర్స్ సాయి, శ్రీకాంత్ ,విద్యార్థులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మికవేత్త సంత్ రవిదాస్ పోస్టర్ ఆవిష్కరణ



ఆలేరు, 23 ఫిబ్రవరి, ప్రభాతవార్త :

గొప్ప ఆధ్యాత్మికవేత్త, కవి, సంఘసంస్కర్త రవిదాస్ జయంతి నీ పురస్కరించుకొని ఆయన పోస్టర్ను ఆలేరు మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత కళా ప్రముఖ తెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ.కులమతాలు లేవని, పుట్టుకతో ఎవరూ గొప్పవారు కాదని, అందరూ సమానమేనని, చేసే కర్మల వల్ల మాత్రమే గౌరవం లభిస్తుందని, భగవంతుని చేరుకోవడానికి ఆడంబరాలతో కూడిన పూజలు అక్కర లేదని, నిశ్చలమైన భక్తి ఉంటే చాలు చాలు" నని సంత్ రవిదాస్ బోధనలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత కళాప్రముఖ్ బండిరాజుల శంకర్, జిల్లా కన్వీనర్ పులమేని అంబేద్కర్, ఆలేరు మోచీ సంఘం అధ్యక్షులు బెదరకోట దుర్గేశ్, సభ్యులు చంద్రగిరి రమేశ్, చంద్రగిరి లింగం, అలిసేరి వెంకటేశ్, ఉపాధ్యాయులు తరిగొప్పుల రమేశ్, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, జూకంటి సిద్ధులు, పిస్కె గణేశ్, పంతంగి శివ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరలో అమానుష ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి



. ఆలేరు, ఫిబ్రవరి 23,,ప్రభాతవార్త :

నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న అమానుష ఘటన తీవ్ర కలకలం రేపింది. దేవుడి దర్శనార్థం జాతరకు వెళ్లిన గణేష్ ,చంద్రకళ రజక కుటుంబాన్ని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు అడ్డుకొని దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెలువడ్డాయి.బాధితుల కథనం ప్రకారం, సర్పంచ్ తుకారాం రెడ్డి సహా ఉండ్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, కన్ని రెడ్డి, ఉపేందర్ రెడ్డి తదితరులు దేవాలయ ప్రవేశం విషయంలో అడ్డుకొని, ప్రశ్నించగా దుర్భాషలాడుతూ గణేష్‌పై , ఆయన బంధువులపై కిరాతకంగా దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో రెండు నెలల పసికందును కూడా కాలితో తన్నడంతో శిశువు మృతి చెందినట్లు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై హత్య కేసు (మర్డర్ కేసు) నమోదు చేసి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆలేరు పట్టణ రజక సంఘం డిమాండ్ చెశారు.అనంతరం తహసీల్దార్ వి. ఆంజనేయులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో రజక సంఘము అధ్యక్షులు వడ్డెమన్ నరేందర్, ప్రధానకార్యదర్శి ఆలేటి అజయ్, అనిల్, ముదిగొండ శ్రీకాంత్,వెంకట్ బాబు,ఆలేటి సంతోష్, బాలకిషన్, పాండు,ఎల్లేందర్, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణకు హాజరైన రాజపేట సర్పంచులు

రాజాపేట ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

రాజాపేట మండలంలోని నూతన సర్పంచులు శిక్షణకు హాజరయ్యారు. సోమవారం పోచంపల్లి లోని స్వామి రామానంద్ తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఐదు రోజులు శిక్షణ జరగనుందని చెప్పారు.

## బేగంపేటలో శతాధిక వృద్ధురాలు మృతి

రాజాపేట ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు వల్లిమెల లక్ష్మి (106) సోమవారం మృతి చెందారు. ఆమె భర్త హన్మంత్ స్వాతంత్ర సమర యోధుడు. జైలు జీవితం కూడా గడిపారు. లక్ష్మికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. 106 సంవత్సరాలకు పైగా జీవించిన ఒలిమెల లక్ష్మి రజాకార్లతో పోరాటం, బాధలు బాధ్యతలు సంతోషాలు సుఖదుఃఖాలు, మనుమలు మనుమరాండ్రు లతో పరిపూర్ణ జీవనం గడిపారని సర్పంచి ఇండ్ల అనూష సుమన్, మాజీ ఎంపిటిసి బోగ హరినాథ్, ఉపసర్పంచి బద్దం మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచి పంబ కర్ణాకర్ లు తెలిపి సంతాపం తెలిపారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.

తుర్కపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



కోనాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చు దిద్దుతానని గ్రామ సర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో డిఎంఎస్ నిధులనుండి ఐదు లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే కోనాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామాన్ని తీర్చి దిద్దుతానని ,ప్రత్యేక నిధులతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్ ,ఉపసర్పంచ్ నీళ్ల కరుణాకర్, గ్రామపంచాయతీ సెక్రటరీ సందీప్ రెడ్డి వార్డు సభ్యులు పసుపుల కనకయ్య అక్కెనపల్లి శ్రీలత బంగారు రెడ్డి, నీల మమత, దుర్గయ్య, పసుల కనకయ్య, మాజీ సర్పంచ్ చాడ గోపాల్ రెడ్డి, పాల సొసైటీ చైర్మన్ పసుపుల కనకయ్య, గువ్వ నర్సింలు నీల చంద్రయ్య, నీల వెంకటేష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి

**.ప్రజల సమస్యల చట్టపర పరిష్కారానికి తక్షణ కృషి.కె నరసింహ , ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**సూర్యాపేట, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:**



పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహజిల్లాపోలీస్,కార్యాలయం నందు పిర్యాదుదారులతో మాట్లాడినారు.జిల్లా,నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు బరోసా కల్పించాలి అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## శిశువు మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి

**.తిరుమలగిరి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లాలో రజకుల మీద జరిగిన దాడిని ఖండిస్తూ, శిశువు మృతికి కారణమైనటువంటి వారందరినీ చట్టపరంగా కఠినంగా శిక్షించాలని రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దాడి ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాల మీద జరిగినటువంటి దాడిగా భావిస్తున్నామని, ఇకముందు ఎలాంటి దాడులు జరిగిన సహించబమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక మండల అధ్యక్షులు పులిమామిడి సోమన్న, ఉపాధ్యక్షులు ఒడ పెల్లి సోమ నరసయ్య, ప్రధాన కార్యదర్శి పులిమామిడి వెంకన్న, కోశాధికారి పోరెల్ల వెంకన్న, గౌరవ అధ్యక్షులు నరసయ్య, పోరెళ్ల లక్ష్మయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి పులిమామిడి బిక్షం, మున్సిపాలిటీ రజక సంఘం గౌరవ అధ్యక్షులు పులిమామిడి మల్లయ్య,మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు అమలగంటి వెంకటేష్, రజక సంగం నాయకులు పులిమామిడి నరేష్,మండల నాయకులు జల్లయ్య, అనంతరం అధ్యక్షులు అంజయ్య,సామాజిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, పూసల సంఘం రాష్ట్ర నాయకులు చేను శ్రీను, బీసీ సంఘం నాయకులు సుంకరి కిరణ్, మైనార్టీ నాయకులు ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే సామాజిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**సూర్యాపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాలు నివారించడం, ప్రమాదాలలో ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక సాయి గౌతమి కళాశాల నందు ఈరోజు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి హాజరై రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం సంభవించడం అంటే ఒక కుటుంబం రోడ్డు పాలవడమని ఇలాంటి సంఘటనలు నిత్యం అనేకంచోటు,చేసుకుంటున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే అవగాహన ముందస్తు జాగ్రత్తలే మార్గమని తెలిపారు. విద్యార్థి దశ నుండే సామాజిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల విద్యార్థులు అంబాసిడర్స్ గా ఉండి తల్లిదండ్రులను చుట్టుపక్కల ఉన్న ప్రజలను పెద్దవారిని నిరక్షరాశులను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తు చేశారు. పిల్లలు వాహనాలు నడపకూడదని తెలిపారు, తల్లిదండ్రులు పెద్దలు హెల్మెట్ ఉపయోగించేలా వారికి తెలియపరచాలన్నారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ పట్టుదలతో కృషి చేయాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం నందు హాజరైన పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి ప్రమాదాల నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం నందు కళాశాల యాజమాన్యం, రెండవ పట్టణ ఎస్సై శివతేజ, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

**సూర్యాపేట కలెక్టరేట్, ఫిబ్రవరి 23 ప్రభాత వార్త**



: జిల్లా కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్, సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ, సూర్యాపేట పట్టణంలో భూ సంబంధిత సమస్యలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని తెలిపారు. భూముల రికార్డుల్లో లోపాలు, పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ ఆలస్యం, సర్వే సమస్యలు, ఆక్రమణలు వంటి కారణాల వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు న్యాయం అందేలా జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా పట్టణంలో ఉన్న ఇతర మౌలిక వసతుల సమస్యలపై కూడా అధికారులు స్పందించి, పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, ఆత్మకూరు మండలం అధ్యక్షులు బొల్లె సైదులు, మామిడి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయము

**నాగారం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త.**

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు సోమవారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచి పరిపాలన విభాగం ను గ్రామపంచాయతీ భవనం నుండి కొనసాగుతుందని భవనమును అతి తొందరలో నిర్మించుకోవడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు గ్రామానికి ఎలాంటి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను ముందు ఉంటానని ప్రజలందరూ ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపు ఉండాలని విజ్ఞప్తి చేశారు పార్టీలకతీతంగా అందరు కలిసిమెలిసి ఉండి సంక్షేమ పథకాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్ మండల నాయకులు కన్నెబోయిన వెంకటమిక్షం ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్ సర్పంచ్ కమటం సునీత శ్రీనివాస్ రవీందర్ నాయక్ బయ్యం సుజాత వెంకన్న షాహినా యాకుబ్ వలి బుక్క శ్రీనివాస్ మామిడి నాగయ్య అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







## అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన

**తుంగతుర్తి. ఫిబ్రవరి 23.ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాలు నివారించడం, ప్రమాదాలలో ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరుకోవడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని టీఎస్ ఆర్ఎస్ గురుకుల పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం సంభవించడం అంటే ఒక కుటుంబం రోడ్డున పడుతుందని అన్నారు.ఇలాంటి సంఘటనలు నిత్యం అనేకం చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే అవగాహన ముందస్తు జాగ్రత్తలే మార్గమని తెలిపారు. విద్యార్థి దశ నుండే సామాజిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ పట్టుదలతో కృషి చేయాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలోపోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయానికి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్ 10 వేల రూపాయల విరాళం

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 23 (ప్రభాత వార్త):**



అర్వపల్లి మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్ సోలిపేట ముదిరాజ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న పెద్దమ్మ తల్లి దేవాలయానికి 10,000 రూపాయలను విరాళంగా కమిటీ చైర్మన్ వెంకన్నకు అందించారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈదుల యాదగిరి, ఆలయ చైర్మన్ వెంకన్న ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రమేష్, దేవాలయం గ్రామ ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడడమే కాక ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మేప జిల్లా అధ్యక్షులు కోలా కర్ణాకర్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ సూర్యాపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాజబోయిన శ్రీకాంత్ ముదిరాజ్, నాయకులు మహేష్, సాయిని మనోహర్, భగత్, వాకిటి వినయ్, శ్రీకాంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**నాగార్జునసాగర్: ప్రభాతవా ఫిబ్రవరి 23**

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగార్జునసాగర్ లో చోటుచేసుకుంది. విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన వల్లేపు నాగరాజు(39) తండ్రి కోటేశ్వరరావు కులం వడ్డెర వృత్తి వెల్డర్ మరియు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవారు. గత 2 సంవత్సరాల క్రితం ఇతని భార్యాపిల్లలు వదిలేసి వెళ్లిపోవడంతో మానసికంగా ఇబ్బంది పడుతూ గత 13వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం చికిత్స పొందుతూ 22వ తేదీ ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు చనిపోయాడని మృతుని తండ్రి వెంకటేశ్వరరావు సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా విజయపురి టౌన్ ఎస్. ఐ జి ముత్తయ్య తెలిపారు.

## రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ లకు సన్మానం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 23ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో రాం నగర్ ప్రాంతానికి చెందిన 13వ వార్డు కౌన్సిలర్ గా బత్తుల వాణి విప్లవ్ గౌడ్, 12 వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, 18 వ వార్డు కౌన్సిలర్ గా బుడ్డ సురేష్, 19 వ వార్డు కౌన్సిలర్ గా పిల్లల మర్రి మధుసూదన్ లు భారీ విజయం సాధించగా, సోమవారం రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొదుల యాదగిరి అధ్యక్షతన ఘనంగా సన్మాణించడం జరిగిందిగి. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీ ల నుండి గెలుపొందిన కౌన్సిలర్ లు మెజారిటి స్థానం లో రాంనగర్ కాలనీ 13 వ వార్డు కు చెందిన వారే కావడం గర్వకారణం అన్నారు. అభివృద్ధి లో వెనుక బాటుకు గురైన 13 వ వార్డును కౌన్సిలర్ ల సహకారం తో అభివృద్ధి చేయాలని కోరారు. మునుముందు మరిన్ని పదవులు చేపట్టాలని ఆశించారు. సందర్భంగా స్థానిక కౌన్సిలర్ భక్తుల వాణి విప్లవ గౌడ్ మాట్లాడుతూ తమపై ఉంచిన అపారమైన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ శక్తి వంచన లేకుండా అభివృద్ధి పనులను చేపట్టి మున్సిపాలిటీకే ఆదర్శ కాలనీగా రాం నగర్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ పాక పద్మ, మాజీ వార్డు మెంబర్ జటంగి కృష్ణ, బొమ్మిరెడ్డి సంజీవ రెడ్డి, యూత్ గౌరవ అధ్యక్షులు చింతల బాబు, బోదుల లింగస్వామి, శ్యామాల లింగస్వామీ, ఎర్రసాని శేఖర్, ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కనకమోని శ్రీనివాస్, జటంగి రవి, సభ్యులు జటంగి రాజు, కోనేటి కృష్ణ, కాలనీ వాసులు వర్కల కుమార్, తొర్పునూరి బాబు, మార్గం నర్సింహా,కళ్లెం నాగరాజు, సంగీశెట్టి రమేష్,గుండ్ల నాగరాజు, యూత్ సభ్యులు బోదుల నరేష్,కడెం వెంకటేష్, ఊధరి స్వామీ నాదం, బయ్యా సంపత్, చింతల హేమంత్, కత్తుల రవి, మహిళలు తొర్పునురి బాలమ్మ, బయ్యా కవిత తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపల్ అభివృద్ధికి నిరంత కృషి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీని అని రంగాల్లో నగరానికి దీటుగా అభివృద్ధి చేయడం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గా నియమితులైన గోశిక వినయ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం హైదరాబాదులోని కోమటిరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి ్మ సైతం కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పురపాలిక పాలకవర్గంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం స్థానికంగా వారి మధ్య ఉంటూ నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోశిక చంద్రకళ, గోశిక శ్రీకాంత్, బత్తుల యశ్వంత్, గంజి క్రాంతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీ కి వెన్నుపోటు పొడిచిన ఇంటి దొంగలను వదిలిపెట్టేది లేదు

**తుంగతుర్తి . ఫిబ్రవరి 23. ప్రభాతవార్త**



తుంగతుర్తి లోనిఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలోనే మూడు రోజులుఉంటానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యాన్ని పరిశీలించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇంటి దొంగలపై చర్యలు తప్పవని అన్నారు. మొన్న జరిగినటువంటితిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో కావాలని కొంతమంది కాంగ్రెస్ పార్టీ ఇంటి దొంగలే ఓటమికి పాల్పడ్డారని వారిపై పార్టీ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో కొత్త ,పాతవారు అనే భేద అభిప్రాయాలు లేవని, అందరూ ఒకే గొడుగు కింద ఉండి రానున్న స్థానిక సంస్థలఎన్నికల్లో అత్యధిక స్థానాల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. వారంలో మూడు రోజులు క్యాంపు తుంగతుర్తి కార్యాలయంలోనే ఉండి ప్రతి కార్యకర్తకు ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.తుంగతుర్తిలో రెండు కోట్ల రూపాయలతో బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా నియోజకవర్గానికి 3500 ఇండ్లు వచ్చాయని, పేద ప్రజలు ఇంటి నిర్మాణ పనులు చేపట్టుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీ, రైతు భరోసా ,మహాలక్షి ్మ పథకం ,ఇందిరమ్మ ఇండ్లు , సన్న బియ్యం పంపిణీ రైతులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజా పాలనను ప్రజలు అభినందిస్తున్నారని అన్నారుఅభివృద్ధి పథకాలు పేద ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని అన్నారు. మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల భవనిర్మానం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తుంగతుర్తి అభివృద్ధి నా ధ్యేయమని నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మాజీడి సి సి బి డైరెక్టర్ గుడిపాటి సైదులు ,మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, నూతనకల్ మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి. సర్పంచులు దాసరి రేణుక శ్రీనివాస్, కలకోట్ల మల్లేష్, చిలుకల మంజుల వెంకన్న, గుగులోతు స్వాతిభాస్కర్. పచ్చిపాల వెంకన్న. అజయ్, కొండరాజు. మాచర్ల అనిల్. సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి వుంది

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేస్తామని, సూర్యాపేట సమగ్ర అభివృద్దికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎఐ సిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది లు అన్నారు. సూర్యాపేట 34 వ వార్డు హ్యాబర్ట్ నగర్, 60 ఫీట్ల రోడ్ ను కలిపే కల్వర్ట్ నిర్మాణానికి ప్రతిభ కాలేజ్ పక్క సందులో సోమవారం నాడు మున్సిపల్ చైర్పైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా ఎఐ సిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు పాల్గొన్నారు. అలాగే ఆక్స్ ఫర్డ్ స్కూల్ నుండి డి మార్ట్ రోడ్ ను కలిపే కల్వర్టు నిర్మాణానికి కూడ శంకుస్థాపన చేశారు. ఈ రెండు కల్వర్టులు గత ముప్పై సంవత్సరాల నుండి నిర్మాణం జరగకుండా పెండింగ్ లో వుండగా, తాను మున్సిపల్ చైర్మన్ గా గెలిచిన వెంటనే మొదటి శంకుస్థాపన కార్యక్రమంగా మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది చేపట్టడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముప్పై సంవత్సరాల నుండి తాము కల్వర్ట్ నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్న ఇప్పటికి, ఈ రోజున తమ కల నేరవేరిందని వారు అన్నారు.అనంతరం వాసవి మాత ఆలయం వెనక రోడ్డు కు, స్థానిక 37 వ వార్డులో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ లు నాగుల వాసు, బైరు శైలేందర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, బైరు వెంకన్న, నరేందర్ నాయుడు, దంతాల వీరయ్య, ఆలేటి మాణిక్యం, నేరెళ్ల మధు, రాచకొండ శ్రీనివాస్, సాయి నేత తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ వార్త

## మహిళలపై నేరాల విషయంలో మోదీ మౌనం సిగ్గుచేటు

**– అల్కా లాంబా ప్రశ్నలకు వెంటనే సమాధానం చెప్పాలి: డా. రేఖ బోయలపల్లి**

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 23 (ప్రభాత వార్త):**



దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దారుణ నేరాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిరంతర మోనం తీవ్రంగా ఖండించదగ్గదని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంకిత భండారి హత్య కేసు, ప్రజ్వల్ రేవన్న లైంగిక దాడుల కేసు సహా బీజేపీకి చెందిన పలువురు నాయకులపై బయటపడుతున్న మహిళలపై అనేక అమానుష ఘటనల విషయంలో ప్రధాని స్పందించకపోవడం దేశ మహిళల మనోభావాలను దెబ్బతీస్తోందని పేర్కొన్నారు.ఈ ఘటనలపై ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా ధైర్యంగా లేవనెత్తిన ప్రశ్నలు దేశ ప్రజల మనస్సాక్షి ని కదిలిస్తున్నాయని డా. రేఖ అన్నారు.“ఎన్నికల సమయంలో మహిళల భద్రతపై భారీ హామీలు ఇచ్చిన ప్రధాని, ఇప్పుడు మహిళలు న్యాయం కోసం పోరాడుతున్నప్పుడు ఎందుకు నిశ్శబ్దం పాలవుతున్నారు? నేరస్తులు బీజేపీకి చెందినవారైతే చట్టం నోరు మూయాలా?” అన్న అల్కా లాంబా ప్రశ్న ప్రతి భారత మహిళ హృదయంలోని ఆవేదనను ప్రతిబింబిస్తోందని ఆమె అన్నారు.మోదీ మోనం మహిళల భద్రతపై కేంద్ర ప్రభుత్వ నిజమైన వైఖరిని బయటపెడుతోందని తీవ్రంగా విమర్శించిన డా. రేఖ, అల్కా లాంబా చూపుతున్న ధైర్యవంతమైన నాయకత్వం దేశ మహిళలకు నూతన శక్తి, న్యాయం కోసం పోరాడే ధైర్యాన్ని ఇస్తోందని పేర్కొన్నారు. మహిళలు ఇక మోనం వహించబోరని, వారి గౌరవాన్ని కాపాడడంలో విఫలమయ్యే ప్రతి నాయకుడిని స్వయంగా ప్రశ్నించే సమయం వచ్చిందని ఆమె స్పష్టం చేశారు.మహిళల గౌరవం, హక్కుల రక్షణ, న్యాయం కోసం తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు డా. రేఖ బోయలపల్లి ప్రకటించారు.

## రజక కులస్థుల పై దాడి కి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిచాలి

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**



రజక కులస్థుల పై దాడి కి పాల్పడిన వారిని కఠినంగా శిక్షి ంచాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, టి యు జెఏసి సూర్యాపేట జిల్లా ఇంఛార్జ్ పిడమర్తి లింగయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో నాలుగు రోజుల క్రితం టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించారనే సాకుతో చాకలి కులస్థులు అయిన గణేష్,చంద్రకళ,మోనికల పై అదే గ్రామానికి చెందిన సర్పంచ్ తుకారాం రెడ్డి నాయకత్వంలో సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మధు రెడ్డి లు అగ్రకుల దురహంకారం తో దాడి చేసి గాయపరచడం హేయమైన చర్యని ఈ చర్య సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు.రెండు నెలల పసిపాపను కాలుతో తొక్కి చంపడం అత్యంత అమానుషమని ఖండించారు. అగ్రకులాలు చేసిన ఈ క్రూరమైన దుశ్చర్య ను తీవ్రంగా పరిగణిస్తున్నామని హంతకుల పై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట ప్రభుత్వం బాధితుల కు నష్టపరిహారాన్ని అందించి, హంతకులు ఎంతటి వారైనా ప్రభుత్వం, న్యాయవ్యవస్థ ఉపేక్షి ంచకుండా కఠినంగా శిక్షి ంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన ను హైకోర్టు, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని తిల కించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభ చార్యులు,రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు,ఆలయ సిబ్బంది,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి భాగస్వాములు కావాలి

### కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి





**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** హుజూర్నగర్ అభివృద్ధిలో మున్సిపల్ చైర్మన్ పాలకవర్గం తో పాటు ప్రజలు భాగస్వామ్యం కావాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కోరారు సోమవారం హుజూర్ న గర్ మున్సిపల్ నూతన చైర్మన్ దంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ కౌన్సిలర్ సభ్యులను కోదాడ ఎమ్మె ల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సోమవారం సన్మానించి అభి నందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతిసంపత్ రెడ్డి, మంజుల, ఊహ, కోలా ఉదయ భాను, జక్కుల మల్లయ్య, కోడి జ్యోతి, నాగలక్ష్మి, పద్మా రెడ్డి, తండు ప్రసాద్ గౌడ్, కామేశ్వరి సుష్మ, ధనమ్మ నాగమనణి , సైదులు సావిత్రమ్మ, నందిగామ శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

**చిట్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**




అక్రమంగా గోవులను కబేలాకు తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు సుమారు ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాలు ప్రకారం పోలీస్ స్టేషన్ ఎదుట వాహనాలను తనిఖీ చేస్తుండగా కోదాడ నుండి హైదరాబాద్ కబేలకు తరలిస్తున్న టి ఎస్ 29 టి 3458 నెంబర్ గల బొలేరో వాహనాన్ని అదుపులోకి తీసుకొని అందులో అక్రమంగా తరలిస్తున్న తొమ్మిది గోవులను గోశాలకు తరలించి, డ్రైవర్ షేక్ జానీ పాషా, యజమాని వేముల అనిల్ కుమార్ లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# నకిలీ ఫోన్ పే తో మోసం

## ఫోన్ పే చేస్తానని డబ్బులు తీసుకుని ఉడాయించిన కేటుగాడు

**హుజూర్ నగర్ క్రైం, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:**
పోలీసులు బ్యాంకు అదికారులు ఆన్ లైన్ మోసాల పై ఎన్నిసార్లు అవగాహన కల్పించినా డిజిటల్ నగదు లావాదేవీల్లో ఇటీవల కాలంలో ఏదో ఒక చోట ప్రజలు మోసపోతూనే ఉన్నారు. అలాంటిదే సోమవారం హుజూర్ నగర్ లో జరిగింది. బాదితుడు చీదర అంబరీష్ వివరాల ప్రకారం పట్టణంలోని గాంధీ పార్కు సెంటర్లో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు . షాపు దగ్గర కు ఓ వ్యక్తి బైకు పై వచ్చి తన అమ్మ ఆసుపత్రిలో ఉంది.తనకు అత్యవసరంగా డబ్బులు అవసరం 40 వేలు ఫోన్ పే చేస్తానని తనకు డబ్బులు ఇవ్వాలని బదులుగా 400 రూపాయలు ఇస్తానని నమ్మించాడు.షాపులో ఉన్న స్కానర్ కు డబ్బులు పంపించినట్లు ఆ వ్యక్తి తన ఫోన్ లో సక్సెస్ మెసేజ్ రిసిప్ట్ చూపించాడు. దీంతో సదరు హోటల్ నిర్వహకుడు 40 వేలు డబ్బులు అతనికి ఇచ్చాడు. హోటల్ యజమాని తన పనిలో నిమగ్నమవగానే డబ్బులు లెక్కపెట్టుకుంటూ అక్కడినుంచి జారు కున్నాడు. కొద్ది సేపటి తరువాత ఫోన్ లో ట్రాన్సాక్షన్ హిస్టరీ చేయగా డబ్బులు జమ కాలేదు . దీంతో తాను మోసపోయానని గుర్తించి చుట్టు ప్రక్కల వెతికినా అతని ఆచూకీ లబించలేదు. దీంతో పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు అంబరీష్ తెలిపాడు. గత కొంత కాలంగా హుజూర్ నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్ల,గరిడేపల్లి ,మట్టంపల్లి , మేళ్లచెర్వు లలో దుకాణాదారులనే టార్గెట్ చేసుకుని కారులో దర్జాగా తిరుగుతూ ఫోన్పే నగదు లావాదేవీల పేరుతో మోసం చేస్తున్న ముఠా తో వ్యాపారులు బెంబేలేత్తుతున్నారు.

## టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త :**
నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో నియోజకవర్గ ఇంచార్జ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో టీ డి పి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావే శం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడు తూ తెలంగాణ లో తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడమే మన లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాల న్నారు. ఈ సమావేశం లో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొలంపల్లి అశోక్ కుమార్, కాణిపాకం బోర్డు మెంబర్ శ్రీపతి సతీష్ కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రాఘవులు లు మాట్లాడు తూ పార్టీ బలోపేతం పై దిశా నిర్దేశం చేశారు. పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకుల ఆదేశాను సారం, హుజూర్ నగర్ నియో జకవర్గం లోని అన్ని మండలాల అధ్య క్షులు, కార్యదర్శులను, కార్య వర్గ సభ్యుల ఎంపిక ప్రక్రియ చేశారు ఈ ఎంపిక చేసిన సభ్యుల జాబితా ప్రతిపాద నలను ఆమోదం కోసం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి నివేదించడం జరుగుతుందని తెలిపారు



తెలుగుదేశం పార్టీలో 10 కుటుంబాలు చేరగా వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు అమరారపు శ్రీమన్నారాయణ కొమ్మ గాని వెంకటేశ్వర్లు, కీసరి నాగయ్య ముదిరాజ్, బానోతు నాగేశ్వరావు నాయక్ బొగ్గవ రపు వీరభద్రం మేకల రామారా వు యాదవ్, మీసాల బాలయ్య కస్తాల కనకరత్నం, పోలగాని సురేష్, తురక గోపి, దారగాని కాశయ్య గౌడ్ జక్కుల కిరణ్, రౌతు వీరయ్య, భూక్య బాలాజీ నాయక్,చల్లా వంశీ,వల్లభ దాస్ కోటయ్య గౌడ్,గుండు వెంకటేశ్వర్లు గౌడ్, నందిగా మ నగేష్, బానోతు హుస్సే న్ నాయక్, బానోతు లక్ష్మణ నాయక్,ఎం వెంకటపతి రాజు,ఉదారి వెంకటయ్య,మేకల వెంకటేశ్వర్లు ఎల్లావుల ఉపేంద ర్ తదితరులు పాల్గొన్నారు

## మతసామరస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా....

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**చింతపల్లి ఫిబ్రవరి 23 ప్రభాత వార్త :** ప్రభాత మతసామరస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. గత రెండు రోజుల నుండి మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామంలో కొనసాగుతున్న 57వ హజరత్ అబ్బాస్ దర్గా ఉర్సు ఉత్సవాలకు సోమవారం పల్లా వెంకట్ రెడ్డి, నెల్లికంటి సత్యం సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ ఆధ్వర్యంలో దర్గా ముత్తవల్లి మహమ్మద్ చాంద్ పాషా, యూసుఫ్ పాషా వారికి ఘన స్వాగతం పలికి పూలమాల, శాలువలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం దర్గాను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా పల్లా వెంకట్ రెడ్డి ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా సామరస్య పూర్వక వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలన్నారు. సమాజంలో భేదభిప్రాయాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరు పరమత సహనం చాటుతూ ఐక్యమత్యంతో ముందుకెళ్లాలన్నారు. ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘటించారు. దర్గా అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావ్, నాయకులు వేముల బుచ్చయ్య, చేపూరి వెంకటయ్య, గనిపల్లి రాములు, సైదులు, మల్లయ్య, రామకృష్ణ, అబ్బయ్య, బిక్షమయ్య పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఫిబ్రవరి 23** ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు .అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పెండింగ్లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి, నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సోమవారం మొత్తం 138 ఫిర్యాదులు రాగా రెవిన్యూ శాఖకు 78 , తక్కిన 60 వివిధ శాఖలకు చెందిన ఫిర్యాదులు ఉన్నాయి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డి ఓ. రమణారెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు



## దళితుల స్మశాన స్థలంపై ఆక్రమణల ఆరోపణలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా 26వ వార్డు బహార్‌పేటలో దళితుల స్మశాన వాటికపై జరుగుతున్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు.సర్వే నెంబర్ 804లో ఉన్న దళితుల స్మశాన స్థలాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.2014లో సిపిఎం పోరాట ఫలితంగా అట్టి భూమిని అధికారులు కొలతలు వేయించి, కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంఆర్వో, ఆర్డీవోలు సర్వే నిర్వహించి, ఇది ప్రభుత్వ దళితుల స్మశాన వాటిక భూమి అని నిర్ధారించారని తెలిపారు. అనంతరం బౌండరీలు ఏర్పాటు చేసిదళితుల స్మశాన వాటిక లోఎలాంటి నిర్మాణాలు చేయరాదుఅనే బోర్డును ప్రభుత్వమే ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.అయితే ఇటీవల ఆ బోర్డులను తొలగించి, హౌసింగ్ బోర్డు ప్రాంతానికి ఆనుకొని ఉన్న కొంత భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన



కలెక్టర్ సంబంధిత కమిషనర్‌ను పిలిచి ఆక్రమణలను తొలగించాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.తక్షణ చర్యలు తీసుకోకపోతే సిపిఎం ఆధ్వర్యంలో తీవ్ర పోరాట కార్యక్రమాలు చేపడతామని బట్టుపల్లి అనురాధ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కార్యవర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, బర్ల వెంకటేష్, వోల్దాస్ అంజయ్య, వల్దాస్ వెంకటేష్, చింతల శివ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రకులాల పెత్తందారులను అరెస్టు చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల రజక పసిపాపను హత్య చేసిన అగ్రకులాల పెత్తందారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయకుండా నిరక్ష ్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతుబజార్ ఎదుట సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మెర గ్రామంలో రజకులపై దాడి చేసి పసిపాపను హత్య చేసిన అగ్రకుల పెత్తందారుల దిష్టిబొమ్మను దహనం చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక దంపతులు స్వామివారి దర్శనం కోసం ఆలయంలోకి వెళ్లగా, టికెట్ లేదని అడ్డుకొని వారిపై దాడి చేయడం అమానుషమని వెంకటేష్ తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు వేడుకున్నా, కనికరం లేకుండా పెత్తందారులు దాడికి దిగారని ఆరోపించారు.ఈ క్రమంలో బాధితురాలు కీర్తి తన రెండు నెలల శిశువును చూపించి వేడుకున్నా, ఆవేశంతో ఉన్న పెత్తందారు శ్రీనివాసరెడ్డి ఆ పసిపాపను కాళ్లతో తన్ని విసిరేశారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన శిశువును ఆసుపత్రికి



తరలించగా, కొద్ది రోజుల పాటు మృత్యువుతో పోరాడి శనివారం మరణించిందని పేర్కొన్నారు.పోలీసుల వైఖరిపై తీవ్ర విమర్శలుఇంతటి ఘోర సంఘటన జరిగినప్పటికీ పోలీసులు బాధితుల పక్షాన కేసు నమోదు చేయకుండా, బాధితులపైనే కేసులు నమోదు చేయడం అన్యాయమని వెంకటేష్ మండిపడ్డారు. అగ్రకులాల పెత్తందారులకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారనే అనుమానం కలుగుతోందని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు నెమలి కరుణాకర్, ఐతరాజ కిష్టయ్య, మండల నాయకులు ముదిగొండ నరేష్, మరిపెల్లి కిష్టయ్య, వడ్డెబోయిన స్వప్న, ఎల్లంల అనుష, కంబాలపల్లి యాదయ్య, మరిపెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు

**తహసిల్దార్ అంజిరెడ్డి**

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

భువనగిరి పట్టణ పరిధిలోని హుస్సేనాబాద్ శివారులో గల సర్వేనెంబర్ 157 ప్రభుత్వ భూమిని గతంలో ఇండోర్ స్టేడియం కు కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో సోమవారం తహసిల్దార్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో అట్టి నిర్మాణాలను గుర్తించి తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ స్థలాలలో నేమ్ అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించి రెవెన్యూ అధికారులకు సమాచారం అందజేయాలని



తెలిపారు.ఇండోర్ స్టేడియం స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం గురించి జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ అధికారితో మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీ వాణి రవికుమార్, మున్సిపల్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపదను అమెరికాకు తాకట్టు పెడుతున్న మోడీ

**రామన్నపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్తప్రపంచ**

దోపిడీదారి అమెరికాకు భారత సంపదను నరేంద్ర మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని ఈ చర్యను దేశమేలు కోరే వారంతా ఐక్యంగా ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు స్థానిక రఘురామ ఫంక్షన్ హాల్ లో ఉత్సహ పూరితంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభ సూచికంగా పార్టీ సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అంతర్జాతీయ, జాతీయ పరిణామాలను నిత్యం అవగాహన చేసుకొని ప్రజలను చైతన్యం చేసి పోరాటం చేయడంలో ముఖ్యపాత్ర వహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, జంపాల అండాలు, కందుల హనుమంతు, కల్లూరి నగేష్,గ్రామ శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, గన్నెబోయిన విజయ భాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, బోడిగే రజిత, గొరిగే సోములు, వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్, ఎండీ రషీద్, వెల్లంకి గ్రామ నాయకులు కర్రె సంతోష్, ఆవనగంటి స్వామి,బర్ల బాబురావు,ఎర్రోళ్ళ నర్సింహా, తాటిపాముల సంతోష,తాటిపాముల మహేష్,కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల వనిత, ఆవనగంటి వెంకటమ్మ, తాటిపాముల నవీన్, కరకంటి మల్లయ్య, పున్న దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**



ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయిప్రజావాణిపెండింగ్ ,దరఖాస్తులను కూడా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 48 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారి 8, వైద్య ఆరోగ్య శాఖ అధికారి 7, డి ఆర్ డి ఓ 6 మిగిలిన 30 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని,మొత్తం 99 దరఖాస్తులు, వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు .ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు ,మహిళ ా,శిశుసంక్షేవ ుఅధికారి,కే.నర్సింహారావు,,డి ఎస్ సి డి ఓ కే. దయానంద రాణి,,డి ఈ ఓ ఆశోక్, ట్రైబల్ వెల్ఫేర్అధికారిశంకర్,పశుసంవర్ధక శాఖఅ ధికారి,శ్రీనివాస్అధికారులు, సిబ్బంది,తదితరులు,హాజరైనారు.

## ఒక్కరోజులో రెండు చోరీలు

**.సూర్యాపేట, ఫిబ్రవరి 23 (ప్రభాత వార్త):**



అర్థరాత్రి వైన్ షాపులో,ఓ దేవాలయాన్ని లక్ష ్యంగా చేసుకొని నగదు, బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన సూర్యాపేట రూరల్ మండలం పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కేటీ అన్నారం క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న జీకే వైన్స్‌లో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. దుండగులు షాప్ పైకప్పులోని ఇనుప రేకును తొలగించి లోపలికి ప్రవేశించి కౌంటర్‌లో ఉన్న రూ.14,500 నగదుతో పాటు ఐదు ఫుల్ బాటిళ్లను దొంగలించి పరారయ్యారు. ఈ ఘటనపై జీకే వైన్స్ క్యాషియర్ నారబోయిన నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అదే రాత్రి సూర్యాపేట మండలం కుప్పిరెడ్డిగూడెం గ్రామ శివారులోని శ్రీ సీత రామాంజనేయ స్వామి దేవాలయంలో కూడా చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ ముఖద్వారం తాళాన్ని పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. శ్రీ సీతమ్మ అమ్మవారి మెడలో ఉన్న సుమారు రెండు గ్రాముల బంగారు పుస్తెల తాడు, హుండీలో ఉన్న రూ.2,000 నగదును అపహరించుకుని వెళ్లినట్లు తెలిపారు.ఈ ఘటనపై ఆలయ కమిటీ చైర్మన్ కొండేటి శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఒకే రాత్రిలో రెండు చోట్ల చోరీలు జరగడం స్థానికుల్లో భయాందోళనలు కలిగిస్తోంది. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ట, భేరి పూజ, దేవతాహ్వానం

.... రాజాపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

రాజాపేట మండలం రేణిగుంట రెవెన్యూ పరిధిలోని శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా ఘనంగా చేపట్టారు. వైదిక కార్యక్రమ నిర్వాహకులు మంగళగిరి నవీన్ ఆచార్యులు ఇతర అర్చక బృందం కార్యక్రమాన్ని చేపట్టగా ఆలయ ట్రస్ట్ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు. దాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం సుప్రభాత సేవ ఆరాధన సేవా కాలం నివేదన తీర్థ ప్రసాద గోష్టి శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం సూర్యకాంత శైలజాగ్ని ప్రజ్వలన, యాగశాల ప్రవేశం శాంతి పాఠం, చతుష్టానార్చన అగ్ని ప్రతిష్ట, వైనతేయ ఇష్టి, నిత్య పూర్ణాహుతి, ధ్వజారోహణము, బలిహరణ







నివేదన మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి, శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం, చతుస్థానార్చన, మూల మంత్రమూర్తి మంత్ర, హోమాలు బేరి పూజ, దేవతాహ్వానం, బలిహరణ మంగళ శాసనము తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పచ్చని తోరణాలు పూలమాలలు విద్యుత్తు దీపాలతో అందంగా అలంకరించారు. నేడు ఎదుర్కోలు మహోత్సవం : ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు మంగళవారం సాయంత్రం శ్రీ మహాలక్ష్మీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల తిరు కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని ఎదుర్కోలు మహోత్సవ కార్యక్రమాన్ని అద్భుతంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ట్రస్టు సభ్యులు చెప్పారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## వైభవంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

కామేపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం, సంఘసంస్కర్త సేవాలాల్ మహారాజ్ 287వ,జయంతి వేడుకలను కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో ఆంగోత్ రమేష్ సాధు ఆధ్వర్యంలో ఉత్స వ కమిటీ సారధ్యంలో సోమవారం వైభ వంగా నిర్వహించారు.కోలాహలంగా పం డుగ వాతావరణంలో సాంప్రదాయ వేష ధారణలతో వేడుకలను నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో మహా బోగ్ బండా రో నిర్వహించారు.వేడుకలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,సర్పంచ్ లు అజ్మీర ద్వాలి, అజ్మీర బుల్లి, ఉపసర్పంచ్ లు అజ్మీర బన్సీలాల్, అజ్మీర నాగమణి, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఎస్సై పి.శ్రీకాంత్, ఏవో బి. తారా దేవి, ఎంఈఓ జి.వెంకట్, మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు,ఉత్స వ కమిటీ సభ్యులు భూక్య శ్రీను నాయక్, జర్పుల రామారావు, అజ్మీర హరినాయక్, అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, అజ్మీర చిన్న నాయక్, అజ్మీర కుమార్, అజ్మీర సుశీల బాయ్ ప్రారంభిం చారు.అనంతరం జరిగిన సభలో ఎమ్మె ల్యే కోరం కనకయ్య, అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లా డారు.బంజారాల సంస్కృతి సాంప్రదా యాల పరిరక్షణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి సేవాలాల్ మహారాజ్ అన్నారు.సంఘ సం స్కర్త,బంజారాల ఆరాధ్యదైవం,ప్రకృతి ప్రేమికుడు,ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ అన్నారు.సేవాలాల్ చిత్ర పటా నికి



నివాళులర్పించారు.వారు మార్గంలో పయనిస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒ క్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. జాతిని ఐక్యం చేసి హక్కులకోసం..పా లకులకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. లంబాడి..బంజార సమాజానికి ఆధ్యా త్మిక గురువు..సంస్కర్తగా గుర్తింపు పొం దారన్నారని అన్నారు.మూఢ నమ్మకాల ను,అన్యాయాలను తగ్గించేందుకు కృషి చేశారన్నారని అన్నారు.బంజార జాతి ఔన్నత్యాన్ని ప్రపంచాని కి చాటేలా అహిం సా సిద్ధాంతాలతో పునాదులు వేశారన్నా రని అన్నారు.గిరిజన జాతుల అభివృ ద్ధికి..సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు సద్గురు సంత్ సేవాలాల్ అని వారు పేర్కొన్నారు.భారత సంస్కృతి..సాంప్రదాయాల పరిరక్షణతో పాటు..హిందూ ధర్మస్థాపనలో సేవా లాల్ మహారాజ్ కృషి ఎనలేనిదని అన్నారు. సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఘనంగా నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, రాజ్ కుమార్ జాదవ్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, మాలో త్ రామారావు, బోడ మంగ్యాజి నాయక్, భూక్య నాగేంద్రబాబు నాయక్, భూక్య సీతారాములు, కొర్ర రాములు, అజ్మీర మాన్సింగ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డీఎస్, జిల్లా కాంగ్రెస్ నాయకు లు ఏపూరి మహేంద్ర కుమార్, తోటకూరి శివయ్య, షేక్ పతే మహమ్మద్, మద్దినేని రమేష్ బాబు,మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాజీ సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు వెంకట నరస య్య, సూదనకు కోటయ్య, అజ్మీర రవి, అజ్మీర భాస్కర్,ఆంగోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.తొలుత గోపాలపురం తండా నుండి ఆర్కే పురం లోని జయంతి ఉత్సవాల వేదిక వరకు బంజారా గిరిజన మహిళలు సాంప్రదా య వేషధారణలతో భారీ ర్యాలీ నిర్వహిం చారు.ఈ సందర్భంగా మహిళలు,యువ జనులు, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, అధికారులు, ఉద్యోగులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఎంతగానో అలరిం చాయి.

## వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు



ఐదు రోజుల శిక్షణకార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. స్థానిక రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఫస్ట్ బ్యాంచ్ కింద 15 గ్రామ పంచాయతీలకు చెందిన 124 మంది వార్డు సభ్యులకు వార్డు సభ్యుల విధి విధానాలు, గ్రామ పాలన, అభివ ద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై శిక్షణలో వివరించారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:



ఎరైవ్, ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం వాహన దారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎసఐ అఖిల మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే కార్యక్రమ ప్రధానఉద్దేశ్యమని అన్నారు. వాహన దారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, అతివేగం ప్రమాదకరమని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహన దారులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సరఫరాకు అంతరాయం.

కోదాడ, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :

కోదాడ మున్సిపల్ పరిధిలో మంగళవారం నుండి గురువారం వరకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరాకు అంతరాయం ఉండనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఇమాంపేట వద్ద గల 95 ఎం ఎల్ డి నీటి శుద్ధి కేంద్రానికి అత్యవసర నిర్వహణ కింద పనులు నిర్వహించనున్నందున కోదాడ పట్టణం తో పాటు ఆవాస గ్రామాలైన కొమరబండ, తమ్మర, దుర్గాపురం, బండ పాలెం గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కలగనున్నందున ప్రజలు సహకరించాలని కోరారు.

## హెల్మెట్ లేకపోతే. పెట్రోల్ లేదు



యాదగిరిగుట్ట ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

వాహనదారుడు హెల్మెట్ ధరించకపోతే ఇకపై పెట్రోలు పోసేది లేదని యాదగిరిగుట్ట ట్రాఫిక్కు ఇన్స్పెక్టర్ ఎలగొండ కృష్ణ తెలిపారు. సోమవారం యాదగిరి గుట్ట లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు జరిగిన హెల్మెట్ అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ వాహనం నడిపే క్రమంలో హెల్మెట్స్ ఎందుకు ధరించాలి, ఎటువంటి హెల్మెట్స్ ధరించాలి, ప్రమాదము సమయంలో హెల్మెట్ వాడడం వల్ల ప్రమాదాల నుండి ఎలా ప్రాణాలను కాపాడుకోవాలి, హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు వాటి పర్యవసనాలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ప్రైవేట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ కి ఖర్చుల గురించి తెలియజేశారు. ప్రతివాహన దారుడు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్లు లేకపోతే పెట్రోల్ బంకులను పెట్రోల్ ఇకనుండి పోసేది లేదని తెలియజేశారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన అన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అనేక ఉపయోగాలు



తుర్కపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయం తోనే అనేక ఉపయోగాలు ఉన్నాయని ఏఈఓ కావ్య అన్నారు సోమవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన ప్రకృతి వ్యవసాయ గురించి రైతులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కలిగే ఉపయోగాలను వివరించారు. గ్రామంలో దడక శ్రీనివాస్ అనే రైతు ప్రకృతి వ్యవసాయం యొక్క అనుభవాలను వివరించారు. అనంతరం 125 మంది రైతుల మేల ఆరోగ్య కాదులను పంపిణీ చేశారు ఈ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో 125 మంది రైతుల పొలాల నుండి మట్టి నమూనాలను తీసి వాటిని రాజేంద్రనగర్ మట్టి పరీక్షల ల్యాబ్ కు పంపించడం జరిగిందని ల్యాబ్లో వాటి పరీక్షలు జరిపించి వాటికి ఇప్పుడు నేల ఆరోగ్య కార్డులు ఉత్పత్తి చేయడం జరిగిందని అన్నారు. రైతు పొలాల్లో ఉన్న భూసారం ఫలితాలు పోషకాలు పరిమాణం తక్కువ లేదా ఎక్కువ ఉన్నాయని తెలుస్తుందని, ఈ కార్డులో ఉన్న ఫలితాలను బట్టి రైతు ఎంత ఎరువు వేసుకోవాలో తెలుస్తుందని తెలిపారు. ఆ భూమి ఏ పంటకు ఉపయోగపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు కృషి, సఖి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## వెంకట సాయి ని పరామర్శించిన కౌన్సిలర్ మాదినేని

వైరా టౌన్ ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ 6 వార్డుకు చెందిన పోలూరి సైదులు కుమారుడు వెంకట సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొన్న వైరా మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ సోమవారం సైదులు నివాసానికి వెళ్లి ఆయన కుమారుడు వెంకట సాయిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమాదం జరిగిన తీరును పోలూరు సైదులు ద్వారా అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# చిన్నారి మృతికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ యాదవ్**

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

నాగర్ కర్నూలు జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతరలో చాకలి కులస్తులపై దాడి, రెండు నెలల చిన్నారి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షి ంచాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఆర్పీ ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే విగ్రహం నుంచి కొత్త బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. అగ్రకుల దురంకారం నశించాలని, బీసీలపై అగ్రకుల దాడులు ఇంకెన్నాళ్ళని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటన జరగడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు దశాబ్దాలకు పైగా తక్కువ శాతం ఉన్న అగ్రకులాలకు అధికారాన్ని అప్పగిస్తే బహుజన కులాల పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం స్పందించి రజక కులస్తుల పై దాడి కి పాల్పడిన వారితో పాటు చిన్నారి మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఆర్పీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా కార్యదర్శి మీర్ అక్బర్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా, జిల్లా మహిళా అధ్యక్షురాలు



కొన్నె మంజుల గౌడ్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏశబోయిన మల్లేష్ యాదవ్, సూర్యాపేట మండల అధ్యక్షుడు సోమ గాని లింగస్వామి గౌడ్, ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్, యెగ్గడి మురళి, మామిడి శోభన్, తగుళ్ల జనార్ధన్, భారీ అశోక్, లింగయ్య యాదవ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, రజక ఉద్యోగ సంఘం నాయకులు దామెర శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, మాచర్ల కృష్ణ, టిఆర్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన భవనం లోకి తహసిల్దార్ కార్యాలయం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

చౌటుప్పల్ మండల నూతన తహసిల్దార్ కార్యాలయం ను సోమవారం ఆర్డిఓ వెల్మ శేఖర్ రెడ్డి పూజలు చేసి ప్రారంభించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలో ఉండడం వలన అద్దె కట్టడం భారంగా మారుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు అద్దె భవనంలో కొనసాగుతున్న చౌటుప్పల్ మండల తహసిల్దార్ కార్యాలయం ను పట్టణంలోని హైదరాబాద్ విజయవాడ ప్రధాన జాతీయ రహదారి పక్కన గల పద్మావతి ఫంక్షన్ హాల్ ప్రక్కన ఉన్న టి ఎల్ కె విల్లాస్ నూతన ప్రభుత్వ భవనంలోకి మార్చడం జరిగింది. మండల తహసిల్దార్ బి. వీరాబాయి నూతన కార్యాలయంలో అర్చక స్వాముల ఆశీర్వాదంతో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ వీరాబాయి లు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం, భూముల



రిజిస్ట్రేషన్ ల కోసం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే రైతులు, ఇతరులు పాత కార్యాలయానికి వెళ్ళకుండా నూతనంగా ప్రారంభించిన తహసిల్దార్ కార్యాలయానికి రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సిద్ధార్థ కుమార్ రెడ్డి, మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ శర్మ, రెవెన్యూ గిర్దావర్లు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్ రావు తదితర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేలపట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 23ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోనినేలపట్ల గ్రామపంచాయతీలో దాత మెరుగు శ్రీనివాస్ యాదవ్ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం గ్రామ సర్పంచ్ గంగాపురం వసంత నాగేష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ధాత మెరుగు శ్రీనివాస్ యాదవ్ ను సర్పంచ్ వసంత నాగేష్ గౌడ్ శాలువా కప్పి సన్మానించారు. గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ప్రముఖ వ్యాపారవేత్త మెరుగు శ్రీనివాస్ యాదవ్ ను అడిగిన వెంటనే ముందుకు వచ్చి సహకరించినందుకు గాను అతనికి గ్రామ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రాహ్మణి, గ్రామపంచాయతీ 5వ వార్డు మెంబర్ పాలమాకుల కవిత నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, 6వ



వార్డు సభ్యుడు పాలమాకుల నవ్య నరసింహ, ఏఎంసీ డైరెక్టర్, 9వ వార్డు సభ్యుడు చప్పిడి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ లు గుండు మల్లయ్య గౌడ్, తడక ఆంజనేయులు, మాజీ వార్డు మెంబర్ కోరగోని నరసింహ, నాయకులు పబ్బు మహేష్, గంజి సురేష్, భావండ్లపల్లి రాజు, చౌట లింగస్వామి, పబ్బతి వెంకటేశం గుండు రాజు తదితరులు పాల్గొన్నారు.

# టీజీ పిఓఏ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**.సూర్యాపేట, ఫిబ్రవరి 23 (ప్రభాత వార్త):**

తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ అధికారుల సంఘం (టీజీ పిఓఏ) 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పి. వెంకటరమణ ఆవిష్కరించారు. జిల్లా టీజీ పిఓఏ అధ్యక్షురాలు శైలజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వెంకటరమణ మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య రంగంలో ఫార్మసీ అధికారుల సేవలు కీలకమని, ప్రజలకు సమయానికి నాణ్యమైన ఔషధాలు అందించడంలో వారి పాత్ర ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి ఫార్మసీ విభాగం అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. అనంతరం జిల్లా టీజీ పిఓఏ అధ్యక్షురాలు శైలజ మాట్లాడుతూ, ఫార్మసీ అధికారుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు వారి హక్కులు, సంక్షేమం కోసం జిల్లా కమిటీ నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. సేవా భావంతో పనిచేస్తున్న ఫార్మసీ అధికారులకు సంఘం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు వాణి, జిల్లా కార్యదర్శి నవకాంత్, కోశాధికారి కె. మాధవి, ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు శోభారాణి తదితర ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు.



# అనుమానస్పదంగా వ్యక్తి మృతి.

**సూర్యాపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన చివ్వేంల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామ శివారులో ఉన్నఇటుకబట్టిలో ,చోటుచేసుకుంది. స్థానిక తెలిపిన వివరాలు ప్రకారం, పట్టణ పరిధిలోని 4 వార్డు రాజీవ్ నగర్ కాలనీకి చెందిన రాజు 33, మన వ్యక్తి వల్లభపురం గ్రామ శివారులో ఉన్న ఇటుక బట్టీలో కొంతకాలంగా ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు, రోజువారినే సోమవారం ఉదయం కూడా ట్రాక్టర్ బట్టిలో తిప్పుతుండగా, ట్రాక్టర్ బోల్తా పడి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ట్రాక్టర్ బోల్తా పడి, మరణించాడా లేదా ఏ విధంగా మరణించాడో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి,సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి అట్టి మృద్దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు సమాచారం. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇట్టి విషయంపై ఎస్సై ను అడగగా మృతుని కుటుంబం సభ్యుల నుంచి,ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

# పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులు నిలిపివేయాలని కలెక్టర్ వినతి

**పెద్దవూర, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**



మండల పరి ధిలోని పోతునూరు పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం ఆపాలని కలెక్టర్ కు పోతునూరు గ్రామస్తులు సోమవారం వినతి అందజేశారు. విద్యార్థులకు ఆటంకం కలుగుతుందని అదే విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారికి ఫోన్ ద్వారా తెలియజేశామని గ్రామస్తులు తెలిపారు. వారి నుంచి ఎలాంటి అనుమతులు రాలేదని తెలిపారు. మండల స్థాయి విద్యాధికారులచే ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పాఠశాల ఆవరణలో పంచాయతీ భవన నిర్మా ణం పనులు నిలుపుదల చేయాలని కలెక్టర్ కు ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు. వినతి ఇచ్చిన వారిలో రెడ్డి నరసింహ, తెలపాటి నాగరాజు,మద్దూరు సనంత్ కుమార్, రేపాకుల సాయి కుమార్,కోలుపుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రేవూరి సాకారంతో వంతెన పూర్తి

**నడికుడ,ఫిబ్రవరి 23(ప్రభత వార్త)**

:గ్రామ ప్రజల దశాబ్దాల వారధి కల త్వరలో నెరవేరనున్నది. కంటాత్మకురు వాగుపై ..10 కోట్లతో పూర్తయిన వంతెన ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సాకారంతో పరకాల కంటాత్మకూర్ అంబాల గూనిపర్తి గ్రామాల నడుమ ఒక సంవత్సరంలోనే నిర్మించిన ఈ బ్రిడ్జితో త్వరలోనే అందుబాటులోకి రానున్నది. ఇక రవాణా సౌకర్యం మెరుగుపడి దూర భారం తగ్గనుండగా, నడికూడ మండల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతున్నది.

# రెండు నెలల చిన్నారి మృతి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)**



కుమ్మెర మల్లన్న జాత సందర్భంగా అగ్రకుల అహంకారంతో జరిగిన దుర్ఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెందడం దారుణమని ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవుని దర్శనానికి వెళ్లిన కుటుంబంపై జరిగిన దాడి అమానుషమని ఆయన ఖండించారు. ధార్మిక స్థలాల్లో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉన్నాయని ఎవరికైనా కులం ,వర్గం పేరుతో అడ్డంకులు సృష్టించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో పాల్పడిన అగ్రకుల రెడ్డి వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## వికలాంగుల సామాజిక సేవకు గౌరవం

**గుండాల, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)**

:గుండాల మండలానికి చెందిన వికలాంగులు జవ్వాజి మహేందర్, సింగారం రమేష్‌లకు ఉత్తమ సామాజిక సేవకు గుర్తింపుగా లభించిన "మహాత్మా గాంధీ జాతీయ అవార్డు-2026" నేపథ్యంలో వారికి ఆత్మీయ అభినందన సత్కారం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమం దేశభక్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా జరిగింది. అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుంగపట్ల యాకయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానందం ముదిరాజ్ అవార్డు గ్రహీతలను శాలువా కప్పి, మెమెంటో అందజేసి సత్కరించారు. సామాజిక సేవలో వికలాంగులు సైతం ముందుండి సేవలు అందించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. జవ్వాజి



మహేందర్, సింగారం రమేష్‌లు తమ సామాజిక సేవల ద్వారా వికలాంగుల సంక్షేమం, అవగాహన కార్యక్రమాలు, సామాజిక సమానత్వం కోసం కృషి చేసి ఈ జాతీయ స్థాయి గుర్తింపును పొందడం గుండాల మండలానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సురేందర్, శ్రీనివాస్, దివాకర్, శంకర్ తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి బడ్జెట్ సమావేశం

**యాదాద్రి భువనగిరి, బ్యూరో (ప్రభాతవార్త)**

:జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి అధ్యక్షతన 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది, జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా ఉపసంచాలకులు (వయోజన విద్య), జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం. సుధీర్, గ్రంథాలయ సిబ్బంది తదితరులు హాజరయ్యారు. బడ్జెట్ అంచనాలకు ఆమోదంసమావేశంలో 202627 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అంచనాలను సర్వసభ్యులు ఆమోదించారు. ఈ అంచనాలను పౌరసంచాలకుల శాఖ, హైదరాబాద్‌కు పంపించాలని తీర్మానించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం, జిల్లాలోని శాఖా గ్రంథాలయాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. మౌలిక వసతుల అభివృద్ధిపఠనశాలల విస్తరఆధునిక పుస్తకాల కొనుగోలుడిజిటల్ సేవల విస్తరఫర్నిచర్, విద్యుత్, తాగునీటి సదుపాయాల మెరుగుదదివ్యాంగులకు ప్రత్యేక విభాగంజిల్లా కేంద్ర గ్రంథాలయంలో దివ్యాంజన్ సెక్షన్ ను ప్రారంభించారు. దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక పుస్తకాలు, బ్రెయిల్ సాహిత్యం, సౌకర్యవంతమైన పఠన వాతావరణం కల్పించేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధి ద్వారా చదువు సంస్కృతిని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో ప్రతిపాదించారు.

## కాంగ్రెస్ బలోపేతానికి విప్లవాత్మక శిక్షణా శిబిరం

**డీసీసీ అధ్యక్షులకు రేవంత్ రెడ్డి దిశానిర్దేశం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడమే లక్ష      ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం వికారాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరై పార్టీ బలోపేతంపై కీలక సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ధ్యక్షతన నిర్వహించిన ఈ శిక్షణ శిబిరంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలు, పార్టీ వ్యవస్థాపకులు పాల్గొన్నారు. జిల్లాల్లో పార్టీ నిర్మాణం, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై స్పందన, ఎన్నికల వ్యూహాలు, పార్టీ సిద్ధాంతాలపై అవగాహన వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారూ. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నుంచి శ్రీమతి సోనియా గాంధీ వరకు కాంగ్రెస్ పార్టీ త్యాగాల చరిత్ర కలిగిన గొప్ప సంస్థ అని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, భారత రాజ్యాంగాన్ని అమలు చేసి ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచిన ఘనత కూడా కాంగ్రెస్‌కే చెందుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచే కుట్రలు జరుగుతున్నాయని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయి కార్యకర్త నుంచి జాతీయ నాయకుల వరకు అందరూ ఐక్యంగా పనిచేస్తేనే పార్టీ మరింత



బలపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డీసీసీ అధ్యక్షులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో డీసీసీ అధ్యక్షులు తాము అధిపతులమనే భావనతో కాకుండా, సమన్వయకర్తలుగా వ్యవహరించాలని సూచించారు. విభేదించే నాయకులను కూడా కలుపుకుని ముందుకు సాగాలని, కార్యకర్తలే పార్టీ బలం అని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రతి జిల్లాలో పార్టీ కార్యాచరణను బలోపేతం చేయడం, బూత్ స్థాయి కమిటీలను పటిష్టం చేయడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం ద్వారా కాంగ్రెస్‌ను మరింత ప్రజల దగ్గరకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంపై ప్రత్యేక శిక్షశిక్షణ కార్యక్రమంలో భాగంగాపార్టీ నిర్మాణంపై అవగాహప్రజా సమస్యల పరిష్కారంపై చర్యలు, ఎన్నికల వ్యూహాలు, ప్రచార పద్ధతులుసోషల్ మీడియా వినియోగంకార్యకర్తలతో సమన్వయంవంటి అంశాలపై నేతలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా జిల్లాల్లో పార్టీ కార్యకలాపాలకు కొత్త ఊపునిచ్చే అవకాశం ఉందని నేతలు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజల హక్కుల పరిరక్షణలో ముందుండాలని డీసీసీ అధ్యక్షులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ జిల్లా అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గళమెత్తిన గ్రామ పంచాయతీల కార్మికుల గర్జన కలెక్టర్ కార్యాలయం ముట్టడి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ భారీ ధర్నా చేపట్టారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. హక్కులు ఇవ్వాలని, జీవన భద్రత కల్పించాల టూ నినాదాలతో కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పైళ్ల గణపతి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది గ్రామపంచాయతీ కార్మికుల పేర్లు ఇప్పటికీ అధికారిక ఆన్ లైన్ వ్యవస్థలో నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితంగా వేతనాలు, బీమా, ఉద్యోగ భద్రత వంటి కీలక ప్రయోజనాలు అందకుండా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని గ్రామపంచాయతీ కార్మికుల పేర్లను ఆన్లైన్‌లో నమోదు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించే విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకుని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, భద్రత కల్పించాలని నాయకులు కోరారు. కనీస వేతనం రూ. 26,000గా నిర్ణయించి, ఉద్యోగాలను శాశ్వతంగా గుర్తించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, మల్టీపర్పస్ విధానం పేరుతో కార్మికులపై అధిక పనిభారం మోపుతున్న జీఓ నెంబర్ 51ను సవరించాలని, కారోబార్ బిల్లును అమలు చేసి కలెక్టర్లకు ప్రత్యేక అధికారాలు కల్పించాలని కోరారు. ప్రస్తుతం మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలను వెంటనే నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలంటే కార్మికుల సంక్షేమం కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేష్, గ్రామపంచాయతీ గౌరవ అధ్యక్షులు దాసరి పాండు, సిఐటియు ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, జిల్లా అధ్యక్షురాలు పొట్ట యాదమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి నకరికంటి రాము, నాయకులు కూరెళ్ల కిష్టయ్య, నాంపల్లి భాస్కర్, బందెల భిక్షం, స్వామి రమేష్, చంద్రకాంత్, స్వామి గౌడ్, గుంతకండ్ల అనిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో కారు వేలం

**మోత్కూర్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త;**

మోత్కూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేయబడిన ఒక కారును ఈ నెల 26వ తేదీన బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ రవిచందర్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. గతంలో బెల్లం అక్రమ రవాణా కేసులో పట్టుబడిన ఇండికా కారును ఫిబ్రవరి 26న ఉదయం 11 గంటలకు మోత్కూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా రూ. 10,000 నగదును రిఫండబుల్ డిపాజిట్ రూపంలో చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వేలం ముగిసిన అనంతరం, కారును దక్కించుకోని వారికి వారు చెల్లించిన డిపాజిట్ మొత్తాన్ని తిరిగి ఇచ్చివేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. వాహనాన్ని కొనుగోలు చేయాలనుకునే వారు నిర్దేశిత సమయానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

**రామన్నపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త;**



27న మండలంలోని ఏన్నారం గ్రామంలో లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడంతోపాటు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లయిన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పనకంటి భాస్కరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మెగా ఆరోగ్య శిబిరంలో గ్రామీణ ప్రజలకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నారం గ్రామ ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రెండు నెలల పసి గుడ్డు ను తొక్కిచంపిన నరరూప రాక్షసులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**.ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త.**                    .



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరగ్రామంలో గత మూడు రోజుల క్రితం శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బీసీ రజక కుటుంబం స్వామివారి దర్శనార్థం టిక్కెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించారని గ్రామ సర్పంచ్ తో పాటు కొంత అగ్రకుల నాయకులు రజకులను కులం పేరుతో దూషిస్తూ విచక్షణ రైతంగా దాడి చేసి సభ్య సమాజం తలదించుకునేలా రెండు నెలల పసిపాపని చూడకుండా కాలుతో తన్ని చంపినారు ఇంతటి దారుణ హత్య చేసిన వారిని ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షి      ంచాలి అలాగే నిందితులకుసపోర్ట్ చేస్తున్న ఎస్సైనికూడా ఎమ్మటేసస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళరమేష్ మాదిగ డిమాండ్ చేశారు

## పోయిన సెల్ ఫోన్ దొరకబట్టి అందజేసిన సీఐ హనుమంత్.    .

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త.**                    .



ఆత్మకూర్ ఎం మండలంలో కాల్వపల్లి గ్రామానికి చెందిన పసునూరి సంధ్య కు చెందిన 15 రోజుల క్రితం సెల్లు పోగొట్టుకోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన సీఐ హనుమంతు ఎంక్వయిరీ చేసి సెల్లును దొరికించుకోవడం జరిగింది సోమవారం సంధ్య అని పిలిచి పోలీస్ స్టేషన్లో సెల్ఫోన్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలీసు లు పాల్గొన్నారు

## పసికందు ప్రాణాలు హరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**చిట్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**



కుల దురహంకారం తో పసి కందును కాలుతో తొక్కి ప్రాణాలు తీసిన దోషులను గుర్తించి, కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రుద్రారపు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణంలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు నిరసన వ్యక్తం చేసి, కుల దురహంకారుల దృష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, రజక సంఘం మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్, కెవిపియస్ జిల్లా నాయకులు బొడ్డు బాబురావు, బి సి సంఘం నాయకులు ఎడ్ల మహా లింగం, ఐతరాజు సైదులు, బిక్షం, శంకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రుద్రా రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23**



మండలంలోని చెరువుగట్టు గ్రామంలో బిరప్ప గుడి సమీపంలో మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ రుద్రా వెంచర్, రియల్ ఎస్టేట్ కార్యాలయాలు జిల్లా గ్రంథాలయం అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ రేగటి మల్లికార్జునరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆఫీసులో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహకులతో కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, నమ్మకం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రజలకు నాణ్యమైన స్థలాలు, చట్టబద్ధమైన డాక్యుమెంటేషన్‌తో అందించడం ద్వారా విశ్వసనీయ సంస్థగా రుద్రా వెంచర్ ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి రియల్ ఎస్టేట్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించగలదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ, చెరువుగట్టు ఆలయ ప్రధాన అర్చకులు కోతులపాటి రామలింగేశ్వర శర్మ, శ్రీను, స్వామి రియల్ ఎస్టేట్ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**కట్టంగూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త,** నూతనం గా గెలుపొందిన వార్డు సభ్యులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు పేర్కొన్నారు. సోమ వారం స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో మండలంలోని వార్డు సభ్యులకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఐదు రోజుల వార్డు మెంబర్ల శిక్షణ కార్యక్రమంలో అందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామ పరిపాలనలో, అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి స్వరూప రాణి, పర్యవేక్షకులు చింతమల్ల చలపతి, టిఓటి లు వెంకన్న, మల్లేష్ , నరసింహ స్వామి, సైదులు పది గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

### సంఘం జిల్లా అధ్యక్షులు పొన్న అంజయ్య

**కట్టంగూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త,** గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్న అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం మండల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు మల్టీ పర్పస్



విధానాన్ని రద్దు చేయాలని, అర్హత కలిగిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని, కార్మికులందరికీ రూ. 10 లక్షల పోస్టల్ బీమా సౌకర్యాన్ని గ్రామపంచాయతీలు కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో పంచాయతీ కార్మికులు కలిమెర రామలింగయ్య, వేముల అంజయ్య, ఊట్కూరు మల్లికార్జున్, పున్నం రాజు వెంకన్న, బెల్లి లింగయ్య, గ ద్దపాటి ఎల్లమ్మ, అన్నెపర్తి గిరి, సైదులు, వినోద, రత్నం ఈదయ్య, పార్వతమ్మ ఉన్నారు.

## సర్వీస్ రోడ్డు గుండా బస్సులు నడపాలని ఆర్ఎంకు వినతి

**కట్టంగూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండల కేంద్రంలో సర్వీస్ గుండా ఆర్టీసీ బస్సులు నడపాలని సోమవారం కట్టంగూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ ఆధ్వర్యంలో నల్లగొండ డిపో ఆర్ఎంకు వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సర్వీస్ రోడ్డు గుండా బస్సులు రాకపోవడంతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు రహదారిపై దాటే సమయంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కట్టంగూర్ పరిధిలో రాంనగర్, అంబటివాగు, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో రిక్వెస్ట్ బస్ స్టాఫ్ బోర్డులు లేకపోవడంతో డ్రైవర్లు బస్సులు ఆపడం లేదన్నారు. సర్వీస్ రోడ్డు గుండా బస్సులు నడపడంతో పాటు, రిక్వెస్ట్ స్టాఫ్ వద్ద సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, వార్డు సభ్యులు యర్కల శశికుమార్, కానుగు శ్రీను, కళ్ళెం నాగేశ్వర్ రావు, పులకరం శ్రీను, ఏకుల సుజాతాసైదులు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రికి వివాహ ఆహ్వాన పత్రిక



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23** తెలంగాణ రాష్ట్రం రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం ఆయన సహోదరుడు నార్కట్పల్లి మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీ శ్రీ వారి జాల వేణుగోపాలస్వామి దేవాలయం అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి తో కలిసి వారి మనవరాలు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

## అక్రమ కట్టడాలపై బీజేపీ నాయకుల ఆందోళన....

**చింతపల్లి ఫిబ్రవరి 23 ప్రభాత వార్త :**



మండలంలో అధికార పార్టీ నాయకుల అండదండలతో కొందరు ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ సోమవారం బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టి స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో, లకు వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని నిర్మాణాలు చేస్తున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని కోరారు. మండలంలో ప్రభుత్వ భూములను పరిరక్షించడం అధికారుల బాధ్యత అని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించని యెడల ఆందోళనలు తీవ్ర ఉధృతం చేపడతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండలపార్టీ అధ్యక్షులు సముద్రాల నగేష్, వెన్నం శేఖర్, కుకడపు రామకృష్ణ, శివర్ల రమేష్, నల్ల సైదులు, ఎర్ర వెంకటయ్య, బొడ్డు మహేష్, సోమరాజు ప్రదీప్, జక్కుల రమేష్, గజ్జ అభినవ్, మోర వెంకటరమణ, కడారి కృష్ణ, కుందేళ్ల శ్రీశైలం, కొప్పుల వెంకటేష్, గడ్డి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తీదేడు హైస్కూల్ ఉపాధ్యాయుల విధి నిర్లక్ష్యం...

### తెలంగాణ లోకాయుక్తకు ఫిర్యాదు

**చింతపల్లి ఫిబ్రవరి 23ప్రభాత వార్త :**



మండల పరిధిలోని తీదేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయుల తీవ్రమైన విధి నిర్లక్ష్యంపై మాజీ ఉపసర్పంచ్ ధరణి పతి రమణారావు, వార్డ్ మెంబర్ మర్ల యాదగిరి సోమవారం తెలంగాణ లోకాయుక్తకు సమగ్ర ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..96 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో హెడ్మాస్టర్ సహా 7 మంది ఉపాధ్యాయులు ఒకేసారి విహారయాత్రకు వెళ్లడంతో జనవరి 27 నుండి 29 వరకు పాఠశాల నిర్వహణ పూర్తిగా స్తంభించిపోయింది. 10వ తరగతి ప్రాక్టీస్ పరీక్షలు సైతం సక్రమంగా నిర్వహించబడలేదని . డీఈవో జారీ చేసిన డిప్యూటేషన్ ఉత్తర్వులను హెడ్మాస్టర్ పాటించడం లేదని ఫిర్యాదులో తెలిపారు. అంతే కాకుండా ప్రాథమిక పాఠశాల ఎర్రమట్టితండాలో ఒక ఉపాధ్యాయుడు 2018 నుండి 2024 వరకు విధులకు హాజరు కాకుండానే జీతాలు పొందినట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాఠశాల మూతపడి గ్రామంలోని చిన్నారులు విద్యకు దూరమయ్యారు. జిల్లా కలెక్టర్, డీఈవో, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్‌లకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి సమగ్ర చర్యలు తీసుకోబడలేదని ఆరోపిస్తూ, లోకాయుక్త స్వతంత్ర విచారణ జరిపి సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులపై కఠిన క్రమశిక్షణాత్మక, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు పిర్యాదులో కోరారు.

## బేటీ బచావో-బేటీ పడావో అవగాహన కార్యక్రమం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23** నార్కట్పల్లి మండలం నెమ్మాని గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక హైస్కూల్‌లో బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమం నిర్వహించబడింది. బాలికల రక్షణ, విద్య, సాధికారత లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ అంజలి మాట్లాడుతూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లల భద్రతకు సంబంధించిన గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ అంశాలను వివరించి, టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లు, ట్రాఫికింగ్ ప్రమాదాలు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి ముఖ్య విషయాలపై సమగ్రంగా చర్చించారు. బాలికలు ఎలాంటి సమస్యలు ఎదురైనప్పటికీ ధైర్యంగా ముందుకు వచ్చి పెద్దలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రధానోపాధ్యాయులు ఏ.నీరజ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.అంజలి, ఆంగన్‌వాడీ టీచర్లు కే . ఏన్న, ఎస్ పి . రమాదేవి, కే . దేవేంద్రతో పాటు కిశోర బాలికలు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.